ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -220 | పేజీలు - 13 వెల - 03/- | గురువారం20 నవంబర్ 2025


## సత్యసాయి సాయి ప్రేమ, సేవా మార్గం

# ప్రపంచానికి ఆదర్శం





## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

**భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే**

**శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు**





**అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు**

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**

**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**

**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని**

పుట్టపర్తి,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది.మిగతాది 2,3 లో...

## నేడు బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

**పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్**

**ఎన్‌డిఏ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..**

**నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు**



పాట్నా,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**:బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు.మిగతాది 2లో...

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**




హైదరాబాద్,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు.మిగతాది 2లో...

## దొంగ ఓట్లతో గెలుపు




**జూబ్లీహిల్స్‌లో ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా**

**బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారుమిగతాది 2లో...

## ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు

**ఎసిబి కోర్టు ముందు లొంగిపోవాలని హైకోర్టు ఆదేశం**

అమరావతి,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**

ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని



## పాలనలో ఇందిరాగాంధీ రోల్ మోడల్

**ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం**

**ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం**

**జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ**

హైదరాబాద్,**నవంబర్ 19 , జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు.మిగతాది 2లో...



## మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

**ఏపీ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్**

**ఏడుగురు మావోయిస్టులు మృతి**

**వీరిలో ముగ్గురు మహిళలు**

**: ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్హా వెల్లడి**



అమరావతి **నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**

ఏపీలోని అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతం మళ్లీ కాల్పుల మోతతో దద్దరిల్లింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్హా ధ్రువీకరించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మాతో పాటు మరో ఐదుగురి ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాతి రోజే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.మిగతాది 2లో...

# ప్రతి ఎకరాకు నీరిస్తాం

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం**

**గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం**

**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం**

**రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి**

**పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి**

కడప,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**: వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు మిగతాది 2లో...




## నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

**వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించిన కోర్టు**

**జగన్ వ్యక్తిగత హాజరు మినహాయింపును వ్యతిరేకించిన సీబీఐ**

**ఆరేళ్లుగా జగన్ కోర్టుకు రావడం లేదని తెలిపిన దర్యాప్తు సంస్థ**




**హైదరాబాద్,నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం తర్వాత అక్రమాస్తుల కేసులోనేడు (గురువారం) హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకానున్నారుమిగతాది 2లో...

# ప్రపంచానికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)
కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

------------------

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

### శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు

పుట్టపర్తి,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం

సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా





విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# పాలనలో ఇందిరాగాంధీ రోల్‌మోడల్

(మొదటి పేజి తరువాయి)
మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు

చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# ప్రతి ఎకరాకు నీరిస్తాం

(మొదటి పేజి తరువాయి)
.తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల



మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# నేడు బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజి తరువాయి)
ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి పేజి తరువాయి)
పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

(మొదటి పేజి తరువాయి)
మహేశ్ చంద్ర లడ్డా విలేకరుల సమావేశంలో ఎన్‌కౌంటర్ వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. మంగళవారం జరిపిన ఆపరేషన్‌కు కొనసాగింపుగా తాజా ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతుల్లో శ్రీకాకుళానికి చెందిన మేటూరి జోగా రావు ఎలియాస్ 'టెక్' శంకర్‌తో పాటు జ్యోతి ఎలియాస్ సరిత, సురేశ్ ఎలియాస్ రమేశ్, లోకేశ్ ఎలియాస్ గణేశ్, సైను ఎలియాస్ వాసు, అనిత, షమ్మీ లు ఉన్నారు.శంకర్.. ఏఓబీ ఏరియా కమిటీ మెంబర్‌గా ఉన్నారు. టెక్నికల్ ఆపరేషన్, ఆయుధాల తయారీ, కమ్యూనికేషన్‌లో ఈయనకు మంచి పట్టున్నది. కాగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి ఇప్పటికే 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు ఆయన చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో మావోయిస్టులు అరెస్ట్ కావటం ఇదే తొలిసారి అని వివరించారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు ముగ్గురు, ప్లాటూన్ సభ్యులు 23 మంది, డివిజినల్ కమిటీ సభ్యులు ఐదుగురితో పాటు ఏరియా కమిటీ సభ్యులు 19 మంది ఉన్నారని వివరించారు. భద్రతా దళాలు 45 ఆయుధాలు, 272 రౌండ్ల బుల్లెట్లు, రెండు మ్యాగజైన్లు, 750 గ్రాముల వైరు, ఇతర మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పోలీసులు.. మావోయిస్టుల కదలికలను ఛత్తీస్‌గఢ్ నుంచి గమనిస్తున్నారనీ, వారి కార్యకలపాల గురించి తెలుసుకున్న తర్వాతే తాజా ఆపరేషన్‌ను చేపట్టినట్టు వివరించారు. ఇక మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టుల కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయని చెప్పారు.

# నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

.(మొదటి పేజి తరువాయి)
ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.
గత ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకాలేదని, ప్రస్తుతం ఈ కేసుల్లోని డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అని సీబీఐ వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, నవంబర్ 21లోగా వ్యక్తిగతంగా హాజరుకావాలని జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, గడువుకు ఒకరోజు ముందే ఆయన కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జగన్ కోర్టు అనుమతితో ఐరోపా పర్యటనకు వెళ్లారు. పర్యటన ముగిసిన వెంటనే వ్యక్తిగతంగా హాజరుకావాలని అప్పుడే కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఆయన హాజరుకాకుండా మినహాయింపు కోరారు. సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, అక్రమాస్తుల కేసులో జగన్ 2013 సెప్టెంబరు నుంచి బెయిల్‌పై బయట ఉన్న విషయం తెలిసిందే.

# ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు

(మొదటి పేజి తరువాయి)
సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# దొంగ ఓట్లతో గెలుపు

(మొదటి పేజి తరువాయి)
. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు.

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం

గురువారం20 నవంబర్ 2025

# సాయి సేవలను మరింత ముందుకు తీసుకెళ్తాం

**ప్రపంచానికి ప్రేమ, సేవ ఇక్కడి నుంచే ప్రసారం -సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె. రత్నాకర్**

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం -మహోత్సవాలలో పాల్గొన్న నటి ఐశ్వర్య, సచిన్ టెండూల్కర్**









**శ్రీ సత్య సాయి ప్రతినిధి, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రానికి ఉదయం 9-50 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. పుట్టపర్తి విమానాశ్రయం వద్ద భారత ప్రధానమంత్రికి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , చీఫ్ సెక్రటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎంపీ బికేపార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,పరిటాల సునీతమ్మ, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం భారత ప్రధాన మంత్రి పుట్టపర్తి విమానాశ్రయం నుండి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మహా సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు బయలుదేరి వెళ్లారు. సత్య సాయి బాబా సమాధిని దర్శించుకున్న అనంతరం శత జయంతి ఉత్సవాలలో భాగంగా హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా సమాధి వద్ద ప్రధాని నివాళులు

**గోదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తికి చేరుకున్నారు. సాయిరాం ధ్వనులతో మార్మోగిన ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రధాన మంత్రికి భక్తులు అత్యంత హృదయపూర్వక స్వాగతం పలికారు.ప్రధాన మంత్రి ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఓంకార హాల్ లో దర్శనం చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర స్థలాల్లో ఉండడం అంటే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అపారమైన కరుణను, మానవాళి శ్రేయస్సు కోసం ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహత్తును మరోసారి స్మరించుకోవడం. ఆయన నిస్వార్థ సేవ సందేశం ఈ దేశానికే కాక ప్రపంచం నలుమూలల ఉన్న కోట్లాది మందిని నిరంతరం ప్రేరేపిస్తోంది. అని పేర్కొన్నారు.తదుపరి కార్యక్రమంగా ప్రధాన మంత్రి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వహించిన గోదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆవులను ముఖ్యంగా గిర్ ఆవులను అందజేశారు. జంతు సంక్షేమం కోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రధాన మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గారు మంచి ఆకాంక్షలు తెలియజేస్తూ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవామార్గాన్ని అనుసరిస్తూ, మనం సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పనిచేయాలన్నారు. సాయిరాం నాదాల మధ్య పుట్టపర్తికి చేరుకున్నాను. భక్తుల నుంచి లభించిన ఈ స్నేహపూర్వక స్వాగతం హృదయాన్ని హత్తుకుంది. ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ సత్యసాయి బాబా సమాధి వద్ద నివాళులు అర్పించి, ఓంకార హాల్ లో దర్శనం పొందాను. ఈ పవిత్ర స్థలాలు ఆయన అపార కరుణను, మానవ సేవకు ఆయన చేసిన జీవితాంత ప్రణాళికను గుర్తు చేస్తున్నాయి. ఆయన బోధించిన నిస్వార్థ సేవ భావం ఇప్పటికీ కోట్ల మందిని ప్రేరేపిస్తోంది.సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలలో జంతు సంక్షేమానికి ప్రతీక.

## భగవాన్ బోధించిన ధర్మాన్ని విస్తరించడం

**సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె. రత్నాకర్**


బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె. రత్నాకర్ మాట్లాడుతూ సాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు, ప్రపంచం నలుమూల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆయన ప్రేమపూర్వక అభినందనలు తెలిపారు.పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా జన్మభూమి మాత్రమే కాదు, ఆయన కర్మభూమి కూడా. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే మానవతా విలువలను ఇక్కడి నుంచే ప్రసారం చేశారన్నారు.బాబా భక్తులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటలను ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు.సాయి భక్తులకు బాబా ఇచ్చిన వాగ్దానం'దీవెనలు అందించడానికి వస్తాను నేడు ప్రధాని పునీత సందర్శనతో నిజమైందని పేర్కొన్నారు.సత్యసాయి విద్యాసంస్థల్లో



చదివిన వేలాది మంది విద్యార్థులు నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్నారని గర్వంగా తెలిపారు. ఆ విద్యార్థుల్లో చాలామంది ఈ శతజయంతి కార్యక్రమాలకు ప్రత్యేకంగా విచ్చేసి సేవలో పాల్గొనడం బాబా బోధనల మహాత్మ్యం అని చెప్పారు. పరమపూజ్య బాబా ప్రసంగాల్లో తరచుగా చెప్పిన ఒక ముఖ్యమైన విషయం గుర్తుచేసుకుంటూ రత్నాకర్ అభినందనతో పేర్కొన్నారు.మా అమ్మ చదవలేదు నన్ను కూడా చదవించలేదు. కానీ ఆమె ఇచ్చిన విలువలు, బాబా ఇచ్చిన దీవెనలు నన్ను నడిపిస్తున్నాయి. దేశంలోని తల్లులు తమ పిల్లలకు జ్ఞానం, విలువలు అందించాలని బాబా ఎల్లప్పుడూ ఉద్బోధించేవారని తెలిపారు. భగవాన్ బోధించిన ప్రేమ, సేవ, ధర్మం మార్గాన్ని భవిష్యత్ తరాలకు మరింత విస్తరించడం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ యొక్క ప్రధాన ధ్యేయమని, భక్తుల సహకారంతో ప్రపంచమంతటా సత్యసాయి సేవలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని రత్నాకర్ వివరించారు.అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ లు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.

## ఆధ్యాత్మిక అనుభూతి మనల్ని ముందుకు నడిపిస్తాయి


**భారత రత్న సచిన్ టెండూల్కర్**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవంలో పాల్గొన్న భారత రత్న సచిన్ టెండూల్కర్ బాబా పట్ల తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని, దివ్యానుభూతులను ఎంతో హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఆయన సందేశం భక్తులను కదిలించేలా, బాబా మహిమను ప్రతీ హృదయంలో మళ్లీ ముద్రించేలాగా నిలిచింది. బాబాకు నా ప్రణామాలు. ఆయన నాకు చిన్నతనం నుంచే ఒక దైవసంబంధం లాంటి అనుభూతిని ఇచ్చారని తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ చెప్పారు.
నాకు ఐదేళ్ల వయసులో ఉండగా ఎక్కడికైనా వెళ్లినా ఈ బాలుడు బాల సత్యసాయి బాబాలా ఉన్నాడని అందరూ చెప్పేవారు. ఆ మాటలు అప్పట్లో వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా, తరువాత బాబాతో ఏర్పడిన అనుబంధం ఆ మాటలకు అర్థం చూపింది. 1990లలో వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి బాబా దర్శనం పొందిన సందర్భాన్ని సచిన్ ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటూ మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహం వుందో బాబా ముందుగానే చెప్పేవారు. ఇది నమ్మశక్యం కాకపోయిన నేను అనుభవించిన సత్యం. శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా ఇచ్చిన బోధనలు తన జీవితాన్ని ప్రభావితం చేశాయని తెలిపారు. 2011 వరల్డ్ కప్‌కు సంబంధించిన తమ జీవితంలో మరచిపోలేని ఘట్టాన్ని ఆయన పంచుకున్నారు.ఆ వరల్డ్ కప్ సమయంలో అపారమైన అంచనాలు, ఒత్తిడి ఉండేవి. బెంగళూరులో మా క్యాంప్ జరుగుతున్నప్పుడు బాబా ఫోన్ చేసి, ఒక పుస్తకం పంపించానని చెప్పారు. ఆ పుస్తకం నాలో అనూహ్యమైన విశ్వాసాన్ని రగల్చిందని సచిన్ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేశారు. 2011లో ముంబైలో ఇండియా - శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్‌లో భారత జట్టు గెలిచి ట్రోఫీ అందు కున్నప్పుడు అది నా జీవితంలో గోల్డెన్ మూమెంట్ అనుభవం చెప్పింది. ఇది బాబా ఆశీస్సుల వల్లే సాధ్యమైంది. ఆ విజయంతో బాబా తనకు అంతర్గత శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రసాదించారని తెలిపారు.బాబా మన వెంట ఉంటే భయం అనే మాటనే ఉండదు. ఆయనను స్మరించడం ఒక ఆశీర్వాదం.ఈ శతజయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప సత్కారం, అదృష్టం, ఆధ్యాత్మిక అనుభూతి అని బాబా ఆశీస్సులు ఎప్పుడూ మనతో ఉన్నాయి మమ్మల్ని నడిపిస్తున్నాయనీ సచిన్ తెలిపారు.

## ప్రజాసేవ ప్రపంచానికి ఆదర్శం

**అంతర్జాతీయ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా అంతర్జాతీయ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తన హృదయపూర్వక భావాలను పంచుకున్నారు. బాబా పట్ల ఆమెకున్న భక్తి, ఆయన బోధనల పట్ల గౌరవం, సేవా మార్గం పట్ల ఉన్న ఆమె నిబద్ధత ఈ సందేశంలో స్పష్టంగా ప్రతిఫలించాయి.భగవాన్ సత్యసాయి బాబా జన్మించి నేటికి వందేళ్లు పూర్తయింది. కానీ ఆయన ప్రభావం, ఆయన దివ్య స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల హృదయాల్లో ఇంకా నిలిచే ఉంది. ఆయన ప్రేమకు, సేవకు, దయకు సరిహద్దుల్లేవు. సేవను నిజమైన నాయకత్వంగా చెప్పిన బాబా బోధనలను గుర్తుచేసుకుంటూ చెప్పారు.
మానవ సేవే మాధవ సేవ అని బాబా నమ్మేవారు. చేసి చూపించారు. ఆయన చేసిన ప్రజాసేవ, ప్రేమ, దయ, పరిపూర్ణత ఇవన్నీ ప్రపంచానికి ఒక ఆదర్శం.భగవాన్ బోధించిన"5 డి "ఎస్" గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు: (శిస్తు), (అంకితభావం), (భక్తి), (దృఢ సంకల్పం), (సత్యాసత్య వివేకం),ఈ అయిదు డి లు మన జీవితానికి దిశగా ధర్మంగా నిలుస్తాయి. బాబా ఎల్లప్పుడూ ఇవే జీవితానికి పునాది అని చెప్పేవారని ఆమె అన్నారు. విద్యలో, ఆరోగ్యంలో సత్యసాయి సంస్థల సేవలు అమూల్యమని తెలిపారు.సత్యసాయి విద్యాసంస్థలు ఉచితంగా వేలాది మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందిస్తున్నాయి. బాల వికాస్ స్కూళ్లలో ఇచ్చే నైతిక బోధనలు భవిష్యత్ తరాలకు వెలుగు చూపు తున్నాయి. ఆరోగ్య సేవల్లో బాబా చూపిన మహోన్నతత గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారుపుట్టపర్తి, కోల్కతా, వైట్ ఫీల్డ్, ముంబై ఈ నాలుగు ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వైద్యం పూర్తిగా ఉచితంగా అందించడం బాబా కరుణామూర్తి హృదయానికి నిదర్శనం. జలసేవ, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారతలో బాబా కార్యక్రమాలు చరిత్రాత్మకమని ఆమె పేర్కొన్నారు.ఏపీ, కర్ణాటక, తమిళనాడులో లక్షలాది మందికి తాగునీరు అందించడం, గ్రామీణాభివృద్ధి, యువత శక్తి వృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేయడంఇవి బాబా యొక్క అపారమైన సేవాశక్తికి ఉదాహరణలు.చివరిగా, ఐశ్వర్య రాయ్ బాబా బోధించిన శాశ్వత విలువలను ఇలా గుర్తుచేశారు.సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస ఇవే ఆయన జీవితం, ఇవే ఆయన సందేశం. ఈ విలువలను మనం ఆచరణలో పెట్టే సమయమే నిజమైన భక్తి. భగవాన్ సత్యసాయి బాబా ప్రేమ, సేవ, కరుణ ప్రపంచానికే ఒక వరమని ఆమె భావోద్వేగపూర్వకంగా తెలిపారు.

## బాబాకు గౌరవార్థంగా ప్రత్యేక రు.100 నాణెం, పోస్టల్ స్టాంపులను విడుదల

**విద్య వైద్యం సేవలు ప్రపంచానికి ఆదర్శం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన కాలంలో ప్రత్యక్ష దైవ స్వరూపంగా ప్రజలకు ప్రేమ, సేవ, శాంతి, సౌభాగ్యం మార్గాన్ని చూపించిన మహానుభావుడు. లవ్ ఆల్ %-% సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్ %-% హర్ట్ నెవర్ అనే ఆయన మహావాక్యాలు ఈ ప్రపంచానికి విశ్వ శాంతి, సర్వజన సుఖాయ అనే ఆయన సంకల్పాన్ని ప్రతిబింబిస్తాయి.ఈ పుణ్యభూమి పుట్టపర్తిలో నేడు జరుగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా ప్రకటించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం.బాబా నమ్మింది ఒకటే %-% మానవ సేవే మాధవ సేవ. అదే ఆయన జీవితం, అదే ఆయన సందేశం. ఆయన మాటలు ప్రపంచం నలుమూలలా కోట్లాది మందిని ప్రభావితం చేశాయి.నాస్తికులను కూడా ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించిన సత్యసాయి సమ్మోహన శక్తి ప్రపంచంలో అరుదైనది. వందలాది దేశాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆయన దివ్య అనుగ్రహం లభించింది. పేద నుండి అగ్రకులాలదాకా, సామాన్యుల నుండి ప్రపంచ నాయకులదాకా అందరి బాధలు వినడం, పరిష్కార మార్గం చూపడం ఆయన ధర్మమైంది. సత్యసాయి సంస్థల ద్వారా అందుతున్న సేవలు ప్రపంచంలో ఏ సంస్థలతో పోలిస్తే ప్రత్యేకమై, విశిష్టమై ఉంటాయి.102 విద్యాసంస్థలు 60,000 మంది విద్యార్థులకు ఉచిత, విలువల ఆధారిత విద్య. 2 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, 2 జనరల్ హాస్పిటల్స్, 2 మొబైల్ హాస్పిటల్స్ %-% రోజుకు 3,000 మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం. త్రాగునీటి కోసం 550 కోట్లు ఖర్చుచేసి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలకు నీటి సరఫరా 30 లక్షల మందికి ప్రయోజనం. 140 దేశాల్లో 2000 కేంద్రాల ద్వారా సేవలు 7.5 లక్షల సత్యసాయి సేవాదళ్ సభ్యులు.చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడరనైజేషన్ స్కీంకు 250 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు.బాబా ప్రజాసేవలో చూపిన వేగం, ఆయన సంకల్ప శక్తి, ఆయన కరుణామూర్తి స్వభావం ప్రపంచానికి ఆదర్శం. పేదల కోసం, నీటి కోసం, ఆరోగ్య కోసం, విద్య కోసం చేసిన సేవలకు ఎటువంటి సాటిలేదు. ఈ శతజయంతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం భగవాన్ సత్యసాయి బాబాకు గౌరవార్థంగా ప్రత్యేక రు.100 నాణెం మరియు పోస్టల్ స్టాంపులను విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఇందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ మహోత్సవానికి స్వయంగా హాజరై ఆశీస్సులు పొందడం, బాబాతో ఆయనకు ఉన్న ఆత్మీయ బంధాన్ని వెల్లడిస్తుంది. ఆయన పాల్గొనడం సత్యసాయి సిద్ధాంతానికి, సేవా కార్యక్రమాలకు మరింత శక్తి నింపింది.మనందరం కలిసి బాబా బోధించిన ప్రేమ, సేవ, ధర్మం, శాంతి సిద్ధాంతాలను మరింత విస్తరించాలి. సత్యసాయి ట్రస్ట్, సేవాదళ్, భక్తులు అందరూ కలిసి భవిష్యత్ తరాలకు ఆయన మార్గాన్ని చేరవేయాలి. ఈ పవిత్ర సందర్భంలో నేను భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ప్రార్థిస్తున్నాను.చివరగా ముఖ్యంగా నా పట్ల మరియు గౌరవప్రదమైన ప్రధాని నరేంద్ర మోదీ పట్ల, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయే శక్తి ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, ప్రఖ్యాత క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీనటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు, భక్తులకు రత్నాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది

## సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున -రైతుల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు

## మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవిరమేష్ -రైతులకు 35.05 కోట్లు వారి ఖాతాల్లో జమ



**అనంతపురం (కళ్యాణదుర్గం), నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా రైతులకు అందిస్తున్న పీఎమ్ కిసాన్, అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులను రైతు ఖాతాల్లోకి విడుదల కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, టీడీపీ సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున చౌదరి, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులను కళ్ళారా చూసి మేనిఫెస్టోలో రైతులకు చేదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు 6310 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరనుండగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 46,680 మంది రైతులకు 35.05 కోట్ల రూపాయలు రైతులకు వారి ఖాతాల్లోకి జమ చేయడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వం రైతులకు కనీసం ఎలాంటి సబ్సిడీ ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురిచేసిందని నేడు అలాంటి పరిస్థితి లేకుండా రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారని తెలిపారు.అందులో భాగంగానే ఇప్పటికే మొదటి విడత నిధులు రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేయగా నేడు రెండవ విడతగ అన్నదాత సుఖీభవ, పీఎమ్ కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లోకి జమచేయనున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు మోరెపల్లి చౌలం మల్లికార్జున అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కృషి చేస్తున్నారని మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్ అన్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మృతికి నివాళులర్పించిన గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం సూరిసింగన పల్లె లో నివాసం ఉంటున్నటువంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ చిన్న పెద్దన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మృతి చెందిన చిన్న పెద్దన్న నివాసానికి వెళ్లి పూల మాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు మా గుమ్మనూరు ఫ్యామిలీ మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ పోతుల అరవింద్ యాదవ్,కుళ్లాయి, భాస్కర్, రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

# బకాయి వేతనాల కోసం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




**అనంతపురం రూరల్, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** రూరల్ గ్రామపంచాయతీలో పనిచేసే 40 మంది గ్రామపంచాయతీ కార్మికులకు,బకాయి పడిన రెండు నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రూరల్ గ్రామపంచాయతీ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం రూరల్ గ్రామపంచాయతీలో పారిశు ధ్య%శ%, వీధి దీపాలు, మంచినీరు, అనేక రకాల పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి, కృషి చేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. అనేక రోజులుగా అధికారుల చుట్టూ తిరిగి, వినతి పత్రాలు సమర్పించి, ఆందోళనలు చేసినా కూడా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుమునుపు ఈ నెల 5న జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశామని, గత సోమవారం జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్ గారిని కూడా కలిసి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరామన్నారు. కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయినా కూడా పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా గత్యంతరం లేని పరిస్థితులలో బుధవారం నుండి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా వేతనాలు లేక, అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నామన్నారు. ఇందులో భాగంగా నెలల తరబడి వేతనాలు రాకుంటే కార్మికులు ఏం తిని బ్రతుకుతారని వారు మండిపడ్డారు. పనులు చెప్పడానికి వచ్చిన చేతులు జీతాలు ఇవ్వడానికి రావా అని నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి పంచాయతీలో ఆదాయం లేదని, ఎల్ ఆర్ ఎస్ కారణంగా పంచాయతీ ఆదాయం రావడంలేదని అధికారులు చెబుతున్నారని మండిపడ్డారు. కార్మికులు చేస్తున్న ఆందోళన దగ్గరికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ బాబు, కార్మికుల దగ్గర నుండే ఫోన్ ద్వారా సర్పంచ్ తో మాట్లాడి గురువారం ఒక జీతం కార్మికుల అకౌంట్లో వేస్తామని, ఈ నెల ఆఖరిలోపు పెండింగ్ ఉన్న జీతం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మా మాట మీద నమ్మకం ఉంచి ఆందోళన విరమించాలని కార్మికులకు, నాయకులకు తెలిపారు. స్పందించిన కార్మికులు నాయకులు కార్యదర్శి మీద నమ్మకంతో ఆందోళన విరమించి, ఈ నెల ఆఖరి వరకు చూస్తామని లేదంటే తిరిగి ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆది, మల్లికార్జున, నాగరాజు, రామంజి, ప్రభుదాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఉక్కు మహిళ, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి (కేకేసి) యం.యం.డి.ఇమామ్ గారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కృషి చేసిన గొప్ప నాయకురాలు, నిరుపేదల కోసం గరీబీ హటావో అనే నినాదంతో ప్రజల్లో తనదైన శైలిలో సేవలతో ప్రజల మనస్సులో చిరస్మరణీయంగా వారి గుండెల్లో నిలిచారన్నారు. ఉక్కు మహిళాగా బిరుదును పొందిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి ఆమె చేసిన సేవలను, ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజీ బషీర్ అహ్మద్, వాసు, షఫీ, శర్మస్, జాకీర్, నరసింహా రెడ్డి, పోతులయ్య, మహబూబ్ భాష, షేక్ మౌలాదిన్ అలీ, యాసిన్, నాని, అభి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ కు స్థలం కేటాయింపు



**అనంతపురం ఆత్మకూరు, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థలం 33 సెంట్ల భూమిని ఏళ్ల సంవత్సరాలక్రితం ప్రభుత్వం కేటాయించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇతరుల భూమిని ఆక్రమించారు. శ్రీ ఆది జాంబవ అరుంధతి సేవాసమితి నాయకులు వెంకటేష్, మల్లన్న, వన్నూరప్ప,మాది హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గోపాల్ పోరాట ఫలితంగా,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు, మండల ఇంచార్జ్ బాలాజీ చొరవతో మండల తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్ అంబేద్కర్ భవన్ పేరిట పట్టా మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల ఎస్సీ సోదరులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఎస్సీ కమ్యూనిటీ భవన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోయ శ్రీనివాసులు, నియోజకవర్గ అధికార ప్రతినిధి శశాంక్ ఆది జాంబవ అరుంధతి సేవా సమితి సభ్యులు వెంకటేష్, మల్లన్న ఒన్నూరప్ప ఎమ్ఎచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు హెచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.





**ఓబులవారిపల్లి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** పుల్లంపేట మండలం అనంతం పల్లె పంచాయతీ, ఎంపీపీ స్కూల్ నందు, బుధవారం మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ108 వ పుట్టినరోజు పుల్లంపేట మండలం అనంతం పల్లె మండల ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజక వర్గం ఇన్చార్జి గోసాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, ఆధ్వర్యంలో, నిర్వహించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య, నియోజకవర్గ ఇన్చార్జి గోసాల దేవి ఇరువురు మాట్లాడుతూ, భారతరత్న, భారతదేశ తొలి మహిళ ప్రధాని, గరీబ్ హఠావో అనే నినాదముతో పేదరిక నిర్మూలనకు, అంటరానితనాన్ని రూపుమాపి హరిజన గిరిజన, బడుగు బలహీన వర్గాల ఇందిరమ్మ గృహాలు పేరట పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఏకైక గొప్ప మహనీయురాలు అని కొనియాడారు, ఈ దేశానికి మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే తప్ప మరి ఏ పార్టీతో సాధ్యం కాదని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ రామకృష్ణ సేవాసమితి భక్త సమ్మేళనానికి తరలి రండి

## నూతనంగా నిర్మించిన దివ్య దేవాలయం ప్రారంభోత్సవం -రామకృష్ణ సేవా సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ మూర్తి





**అనంతపురం ప్రతినిధి,నవంబర్19,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి 8. 8.2004 నుండి హెచ్ ఎల్ సి కాలనీలో వెలిసిందని శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ మూర్తి తెలిపారు. ఎన్నో ధార్మిక, సేవ, ఆధ్యాత్మిక, యువతి యువకులకు వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వామి రామకృష్ణ శారద వివేకానంద బోధనలను వ్యాప్తి చేస్తూ సమితి నందు జరిగాయన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి నూతనంగా నిర్మించిన దివ్య దేవాలయం ఈ నెల 29 న ప్రారంభోత్సవం చేయనున్నారని వారు తెలిపారు. నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో యువజన సమ్మేళన, మహిళా సదస్సులు నిర్వహించనున్నారు. కుటుంబం, బంధుమిత్రుల సమేతంగా మూడు రోజులపాటు జరిగే సమ్మేళన బృహత్ కార్యక్రమంలో పాల్గొని స్వామీజీల ఆశీస్సులు, ప్రసంగాలను ఆస్వాదించాలని వారు కోరారు.

### శ్రీ రామకృష్ణ దేవాలయ ప్రారంభోత్సవం వేడుకలు

ఈ నెల 27న ఉదయం ఏడు గంటల నుంచి గోపూజ, గంగపూజ, వృత్తికాసంఘాహరణం, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, దుర్గా పరమేశ్వరి కళాశారాధన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వచ్చే భక్తాదుల నిమిత్తం భవన నిర్మాణం కావాలని ఆకాంక్షించి, అందరి సమక్షంలో మందిర నిర్మాణం చేపట్టబడిందని ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ మూర్తి తెలిపారు.

### స్వామి విమలాత్మానంద పరమ పూజ్యులు వారి హస్తాలతో ప్రారంభోత్సవం

ఈ నెల 29న శ్రీరామకృష్ణ సేవాసమితిని ప్రారంభోత్సవం చేయనున్నట్లు సెక్రటరీ శ్రీధర్ మూర్తి తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కలకత్తా నుంచి విచ్చేస్తున్న రామకృష్ణ మఠము, మిషన్ ఉపాధ్యక్షులు పరమ పూజ్య విమలాత్మానంద మహారాజ్ వారి హస్తాలతో ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా భక్త సమ్మేళనం కూడా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుండి వివిధ సమితిల భక్తులు హాజరవుతున్నారన్నారు. రామకృష్ణ మఠసాధువులు దాదాపు 30 మందితో కార్యక్రమాల ప్రసంగాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు కొనసాగుతాయి. ముఖ్యంగా ధ్యాన మందిరం ప్రారంభోత్సవం చేయనున్నారు. 29న శనివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహించునున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ మూర్తి తెలిపారు. పుర ప్రముఖులు, ప్రజలు , జిజ్ఞాసులు హాజరయ్యి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# సచివాలయాల సేవల పర్యవేక్షణ నోడల్ అధికారులదే బాధ్యత

## వారంకు 10 సచివాలయాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశాలు కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** కర్నూలు నగరంలో ఉన్న 137 సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందేలా పర్యవేక్షించే పూర్తి బాధ్యత ఇటీవల నియమించిన నోడల్, సహాయ నోడల్ అధికారులదేనని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నూతన నోడల్, సహాయ నోడల్ అధికారులతో మాట్లాడిన ఆయన, నగర ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక సేవలు చేరేలా 15 మంది నోడల్ అధికారులు, వారికి సహాయంగా మరో 15 మంది అధికారులను నియమించామని పేర్కొన్నారు.ప్రతి వారం కేటాయించిన సచివాలయాల్లో నోడల్, సహాయ నోడల్ అధికారులు కచ్చితంగా తనిఖీలు నిర్వహించి, వివరించిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం 14 రకాల ప్రభుత్వ సేవలు సచివాలయాల ద్వారా అందుతున్నాయని, ఇందులో ఏ విధమైన నిర్లక్ష్యం జరిగినా సంబంధిత నోడల్, సహాయ నోడల్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఈ తనిఖీలను సమన్వయం చేస్తూ, ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయడానికి ఒక్కో విభాగం నుండి ఒక్కొక్కరు చొప్పున 7 మంది ప్రత్యేక కార్యదర్శులను కూడా నియమించినట్లు వెల్లడించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత కీలకమని, విధులు బాధ్యతగా నిర్వర్తించే అధికారులను ప్రోత్సహిస్తామని కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
గురువారం20 నవంబర్ 2025

## గరీబి హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం కృషిచేసిన గొప్ప ప్రధాని ఇందిరాగాంధీ

### :-సి.వి.కృష్ణారెడ్డి (గ్రంధాలయాధికారి)




**పాములపాడు నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి విద్యార్థులు, పాఠకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబీ హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరికం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆమె భారతదేశ జాతీయ కాంగ్రెస్ తొలి మహిళ అధ్యక్షురాలుగా పనిచేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీల అసమానతలు తగ్గించడానికి, అంటరానితనంను రూపుమాపడానికి చాలా కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అన్నారు. మనమందరం కూడా ఆమె అడుగుజాడల్లో నడచి, ఆమె ఆశయ సాధన కోసం నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠకులు వీరన్న, పరమేష్, నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాలి

### వైసీపీ 60 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి -ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వరరెడ్డి




**ఎమ్మిగనూరు, నవంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ హయాంలో గ్రామ అభివృద్ధి కుంటుపడింది కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి పార్టీలకు చేరికలు టిడిపిలోకి చేరిన గంజహళ్లి వైసీపీ ఎంపిటిసిల అనుచరులు వైసీపీకి గట్టి షాక్ తగిలింది రానున్న రోజుల్లో స్థానిక సంస్థలగానీ ఏ ఎన్నికలు వచ్చినా కూటమి నాయకులందరూ కలిసి తిరుగులేని విజయం సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు అన్నారు. బుధవారం గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామ వైసీపీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ ఎంపిటిసి బందే నవాజ్ వారి అనుచరులు 60 కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును చూసి పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిందని అందువలన రాష్ట్ర ప్రజలు వైసిపికి 11 సీట్లు కేటాయించారని విమర్శించారు. బడుగులకు న్యాయం జరిగిందంటే ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం అవుతుందన్నారు. గంజహళ్లి బడేసాబ్ తాత దర్గాకు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని, అక్కడ సాగు తాగునీరు వసతిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న చెరువుకు నీళ్లు తెప్పిస్తానని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తాగుడిటి సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ అభివృద్ధి పనులపై సూపరింటెండెంట్ పరిశీలన

### విభాగాల వద్ద పార్కింగ్ వ్యవస్థను వేగవంతం చేయాలని ఇంజినీర్లకు ఆదేశాలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో జరుగుతున్న పార్కింగ్ అభివృద్ధి పనులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు గారు బుధవారం పరిశీలించారు. సూపర్ స్పెషాలిటీ ఓపి బ్లాక్, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్, ఫిమేల్ మెడికల్ వార్డు, ఏఆర్టి సెంటర్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న పార్కింగ్ ఏర్పాట్ల పురోగతిని ఆయన సమీక్షించారు.తదుపరి ఇంజినీరింగ్ విభాగాధికారులతో సమావేశం నిర్వహించి, పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో పార్కింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.అవి పూర్తయ్యే వరకు అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## కర్నూలు జి జి హెచ్ లో పరిపాలన-వైద్య సేవల మెరుగుదలపై సమీక్ష సమావేశం

### డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఆర్ ఎం ఓ లతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లుం మార్గనిర్దేశం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డిప్యూటీ సూపరింటెండెంట్లు మరియు ఆర్ఎంఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %ఉ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ పరిపాలనా పనితీరు వేగవంతం కావడం, విభాగాల మధ్య సమన్వయం మెరుగుపరచడం, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే రోగ సేవల నాణ్యతను పెంచడం, సిబ్బంది బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం, ఆసుపత్రి రోజువారీ పనితీరును సమర్థవంతంగా నిర్వహించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.డిప్యూటీ సూపరింటెండెంట్లు మరియు ఆర్ఎంఓ లకు అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.హెడ్ నర్సింగ్ సేవలను ఇంకా బలోపేతం చేయాలని సూచించారు.హాస్పిటల్‌లో పార్కింగ్ ప్లేస్ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు.అదే విధంగా, ఆసుపత్రిలో అడ్మిషన్లు ఉన్న పేషెంట్లు కలెక్టర్ ఆఫీస్ పక్కన, పుల్లారెడ్డి స్వీట్స్ పక్కన ఉన్న సాలమ్మ సత్రం రూములను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ రూముల వినియోగంపై రోగులకు అవగాహన కల్పించేలా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీబాయి, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ పద్మజ, ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో 25 కోట్లతో కాంప్లెక్స్



**ఎమ్మిగనూరు, నవంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో రూ. 25 కోట్లతో నిర్మించనున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సంప్రదాయబద్ధంగా భూమి పూజ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ రాకతో వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల వనభోజనంలో వైసీపీ ఇన్చార్జి





**ఎమ్మిగనూరు, నవంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి సోదర%-%సోదరీమణుల కార్తీక వనభోజన మహెూత్సవం ఎంతో ఆనందభరితంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కె. చెన్నకేశవ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరై, ప్రజలతో కలిసి వనభోజనంలో పాల్గొనడం కార్యక్రమానికి మరింత వెలుగు నింపింది.ప్రకృతి ఒడిలో జరిగే ఇలాంటి వనభోజనాలు మన సంస్కృతి, సాంప్రదాయాలు, కుటుంబ బంధాలను బలపరచే వేదికలు అని ఇద్దరు నాయకులు పేర్కొన్నారు. పెద్దలు, యువత, మహిళలు భారీగా పాల్గొనడంతో వేడుక ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యంత వైభవంగా కొనసాగింది.


## భారతీయ జనతా పార్టీ లోనికి చేరిక



**గుత్తి నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బుధవారం భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప మండల అధ్యక్షులు పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో నూతన సభ్యుల చేరిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గుత్తి మండల ఇన్చార్జి ప్రతాప రెడ్డి ముఖ్య అతిథి ద్వారా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, మిత్ర బృందం, మరికొంతమంది కొత్తవారిని చేరిక ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలన బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై గుత్తి పట్టణ, మండలం సంబంధించి విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, రైతులు దాదాపు 20 కుటుంబాలు వరకు చేరడం జరిగినది యాగంటిరాజశేఖర్ రెడ్డి టౌన్‌వై రంగారెడ్డి భేతపల్లిఆదినారాయణ బేతపల్లి అజయ్ మాముదురుమహేష్ గుత్తి టౌన్‌పవన్ కుమార్ - తురకపల్లి వి.పెద్ద రంగయ్య లచ్చనిపల్లిఎస్. వేణుగోపాద్ చెట్నేపల్లి బి. తిరుపాలు, ఆంజనేయులు తదితరులను కండవా కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డివి రంగరాజు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బావిగడ్డ ఓబులయ్య మాజీ జిల్లా చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు మనోహర్ గారు మాజీ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ సీనియర్ నాయకులు లక్ష్మయ్య మహిళా నాయకురాలు కందుల హేమలత గారు మాజీ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు బండి జనార్ధన్ సీనియర్ నాయకుడు కరీం కిసాన్ మోర్చా మాజీ మండలాధ్యక్షుడు రంగస్వామి రెడ్డి ఆదినారాయణ చిన్న ఆంజనేయులు మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ హసన్ భాషా మరియు ప్రేమ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండవ విడత నిధులు విడుదల

### జిల్లా రైతులకు రూ.188.98 కోట్లు అకౌంట్లకు జమ -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం నుంచి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధులు విడుదల చేసే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధులు విడుదల చేసే జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, వ్యవసాయ జెడి ఉమామహేశ్వరమ్మ, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మనాయక్, ఎడి సత్యనారాయణ, ఏవో రామకృష్ణ, స్థానిక టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**రూ.188.98 కోట్లు రైతుల అకౌంట్లకు జమ**


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కిసాన్ 21వ విడత - అన్నదాత సుఖీభవ రెండవ విడత కార్యక్రమము కింద ఒక్కొక్క రైతుకు 7,000 రూపాయలు అకౌంట్ కు జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ కింద 5,000 రూపాయలు, పీఎం కిసాన్ కింద రెండు వేల రూపాయలు ప్రతి రైతు అకౌంట్ కు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,75,642 మంది రైతులకు రూ.188.98 కోట్లు రైతుల అకౌంట్లకు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని, ప్రతి ఏడాది 20 వేల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, దీనితో ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో హంద్రీనీవా కాలువ వచ్చాక నీటి వనరులు పెరిగాయన్నారు. ప్రకృతి వ్యవసాయము మరియు ఉద్యాన పంటల పైన ఎక్కువగా దృష్టి పెట్టవలసిందిగా రైతులకు సూచించారు.

**రూ.32.83 కోట్లు రైతుల అకౌంట్లో జమ**

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి నిధులు విడుదల చేసే కార్యక్రమమును ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోయంబత్తూర్ లో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించగా, ఈ కార్యక్రమాన్ని యొక్క లైవ్ టెలికాస్ట్ ద్వారా వీక్షించడం జరిగింది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ఉరవకొండ నియోజకవర్గంకు సంబంధించి 47,680 మంది రైతులకు రూ.32.83 కోట్లు రైతుల అకౌంట్లో జమ చేయడం జరగగా, ఉరవకొండ మండలంలో 8,818 మంది రైతులకు 6 కోట్ల రూపాయిలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి రైతులకు మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కింద ఏమైనా సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వారి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడుత 25, 78కోట్లు విడుదల

### ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు, నవంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)** అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల సందర్భంగా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గారితో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాలను రైతులు, స్థానికులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని 38,318 మంది రైతులకు సంబంధించిన రూ.25.78 కోట్ల చెక్కును ఎమ్మెల్యే గారు అందజేశారు.అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి స్థానికులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వనభోజన మహోత్సవం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహణ

**ఉసిరి చెట్టు కింద వనభోజనం ఆరోగ్యకరం, శుభప్రదం -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హాజరై ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం పోలీసు మినిస్టిరియల్ సిబ్బందితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే శుభఫలితాలు కలుగుతాయని, ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందిలో ఆత్మీయతను పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. హుస్సేన్ పీరా, డీఐజీ కార్యాలయం మేనేజర్ రత్నప్రకాష్, కర్నూలు డిపిఓ ఎఓ విజయలక్ష్మీ, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ ఎఓ దేవి, సూపరింటెండెంట్లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా-వినియోగాన్ని అరికట్టాలి

**-కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఆదేశాలు అక్రమ సాగును గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలిజిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ (%చీజూ=ఐ%) సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల వద్ద మత్తు పదార్థాల ప్రమాదాలను తెలియజేసే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. అన్ని సచివాలయాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌తో కూడిన పోస్టర్లను ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కొన్నిచోట్ల పంట పొలాల్లో కొందరు సాధువులు విత్తనాలు ఇచ్చి గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం అందుతోందని, వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు అలాంటి సాగును గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించడానికి హైదరాబాద్ నుంచి డ్రగ్ అడిక్షన్ కిట్స్‌ను తెప్పించాలని డీఎంహెచ్వోకు ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో "ఈగిల్ క్లబ్స్" ఏర్పాటు చేయాలని డీఈఓను సూచించారు. కర్నూలు నగరంలో కూడా మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన పెంచే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిఒ శాంతకుమారి, ఈగిల్ ఎస్సై సుజన్ కుమార్, డిఎంహెచ్ డా.భాస్కర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర క్రికెట్ టెన్నిస్ బాల్ పోస్టర్ విడుదల

**- శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర**



**ఎమ్మిగనూరు, నవంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)** సందర్భంగా మాజీ మంత్రివర్యులు, స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి స్మారకార్థం ఎమ్మిగనూరులో నవంబర్ 28 నుంచి నిర్వహించనున్న అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, టోర్నీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అవుకు గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామి బాల రూపాల దివ్య దర్శనం





**అవుకు నవంబర్ 19 రిపబ్లిక్ (న్యూస్)**అవుకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గ్రామోత్సవం భక్తులతో కళకళలాడింది. సంప్రదాయం ప్రకారం అయ్యప్ప స్వామిని "బాల యోగి, బ్రహ్మచారి" రూపంగా పూజించే ఆచారంలో భాగంగా ఈ ఏడాది కూడా చిన్నపిల్లలను స్వామి రూపాల్లో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామోత్సవాన్ని స్వాములు (దీక్షధారులు) అత్యంత పవిత్ర అనుభూతిగా భావించి పాల్గొన్నారు. నీరాజనాల సమయంలో "శరణం అయ్యప్ప" నినాదాలతో మారుమోగిన వాతావరణం భక్తి శక్తితో నిండి నిలిచింది. గ్రామోత్సవం నిర్వహణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశయం ఆలయానికి చేరుకోలేని భక్తుల ఇళ్లకు స్వామి స్వయంగా దర్శనమివ్వడం. ఊరేగింపుగా తీసుకెళ్లిన స్వామి విగ్రహానికి మార్గమధ్యలో ఉన్న కుటుంబాలు నీరాజనాలు ఇస్తూ ఆశీస్సులు పొందడం పరమ భాగ్యంగా భావించారు.

ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి చిన్నారి బాల రూపాలు స్వామి విగ్రహానికి నీరాజనాలు ఇస్తూ కనిపించిన దృశ్యం భక్తుల్ని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వామి ఆశీస్సులు చేరేలా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని అయ్యప్ప స్వామి భక్తులు కోరారు

# అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వ అండ

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద కర్నూలులో 2.72 లక్షల రైతులకు 181.51 కోట్లు లబ్ధి**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకం 2025%-%26 రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమం బుధవారం కోడుమూరు నియోజకవర్గంలోని ఆర్.కొంతలపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని, జిల్లాలో అర్హులైన 2,72,757 మంది రైతుల ఖాతాల్లో మొత్తం ?181.51 కోట్లు జమయ్యాయని తెలిపారు.

**ఉల్లి, పత్తి, మిర్చి పంటలపై ముఖ్య సూచనలు**

రైతులు విత్తనాల ఎంపికలో శాస్త్రీయ పరీక్షలు చేసిన, నాణ్యమైన విత్తనాలనే వాడాలని కలెక్టర్ సూచించారు. అకాల వర్షాల కారణంగా ఉల్లి పంట నష్టపోయినా, ఎత్తుమడులు వేసి నాటితే నష్టం తగ్గేదని తెలిపారు.

వ్యవసాయ శాఖ అధికారులు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా ఉల్లి, మిర్చి, వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటల సాగు విధానాలు, విత్తనాల ఎంపిక, టెక్నాలజీ వినియోగం, ఫీల్డ్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రాల పెంపు రైతుల సమస్యలపై చర్యలు

జిల్లాలో ఇప్పటికే 11 పత్తి మిల్స్ ప్రారంభించామని, పత్తి తేమ శాతం 14 వరకు ఉన్నప్పటికీ సీసీఐ రైతులను వెనక్కి పంపకుండా కొనుగోలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ సమస్యలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.

మొక్కజొన్నలో ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, పచ్చిమిర్చి ధర సమస్యలపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.

**ప్రకృతి వ్యవసాయం బహుళ పంటలు పండించాలని పిలుపు**

రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

ప్రకృతి వ్యవసాయంలో 4,000 పెట్టుబడి పెడితే 60,000 లాభం, కొన్నిపంటల్లో 10,000 పెట్టుబడికి 70,000 లాభం వచ్చింది" అని వివరించారు.

ఒక్క పంటపై ఆధారపడకుండా 2%-%3 రకాల పంటలను సాగు చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు కోసం మొక్కలను ఉచితంగా ఇవ్వడంతో పాటు హెక్టార్‌కు ?5,000, అంతర్ పంటలకు మరో ?5,000 సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు -3,135 కోట్లు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కడప జిల్లా నుండి అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ రెండో విడతను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని తెలిపారు. 46,85,838 మంది రైతుల ఖాతాల్లో ?3,135 కోట్లు జమవుతున్నాయని చెప్పారు.

సూపర్ సిక్స్ పథకాలన్నీ సీఎం అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. కేంద్రం ?2,000, రాష్ట్ర ప్రభుత్వం ?5,000 ఇవ్వడం ద్వారా రైతులకు నిజమైన అండగా నిలుస్తోందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఎల్‌డీఎం రామచంద్రరావు, వ్యవసాయ విభాగ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ అదనపు కమిషనర్

**ఆర్.వి.జీ.వి.కృష్ణ : బి.కాంప్యూ గర్ల్స్ హై స్కూల్‌లో పరిశుభ్రతపై అవగాహన విద్యార్థుల్లో సానిటేషన్ అలవాట్ల ప్రాధాన్యతపై సందేశం**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** కర్నూలు నగరంలోని బీ.కాంప్యూ గర్ల్స్ హై స్కూల్‌లో జరిగిన 'డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా' కార్యక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత ఆరోగ్య రక్షణకు కీలకమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.వి.జీ.వి.కృష్ణ తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం, వాటిని పద్ధతిగా వినియోగించడం సమాజ ఆరోగ్యానికి తప్పనిసరి అని సూచించారు.

భోజనానికి ముందు%-%తర్వాత, మలవిసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరిశుభ్రతను జీవనశైలిగా మార్చుకోవాలని ఆర్.వి.జీ.వి.కృష్ణ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్‌లో సేవలందిస్తున్న ఆయాలను శాలువాతో సన్మానించారు. అలాగే పచ్చదనాన్ని పెంపొందించేందుకు స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# రహదారుల్లో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**బ్లాక్‌స్పాట్ల వద్ద బ్యారికేడింగ్, స్ట్రిప్స్, సైన్‌బోర్డులు నెలలోపు ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)** రహదారుల్లో ప్రమాదాలు తగ్గించేందుకు తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత శాఖలకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్‌స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులను ఒక నెలలోపు ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి, నేషనల్ హైవే కర్నూలు అనంతపురం కడప ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ సూచించిన విధంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం, 147 ఇల్యూమినేషన్ల ఏర్పాటు పై శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ మరియు ఆర్అండ్‌బి రోడ్లలో బ్లైండ్ కర్వ్‌ల వద్ద రెండు మూడు నెలలకు ఓసారి బుష్ క్లియరెన్స్, ఎండిపోయిన చెట్ల తొలగింపు తప్పనిసరి చేయాల్సిందిగా ఎస్ఈలను ఆదేశించారు. జాతీయ రహదారులలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా లేదని, వెంటనే సరిచేయాలని పేర్కొన్నారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను డిసెంబర్ 10 లోపు పూర్తి చేసి హ్యాండోవర్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్.హెచ్‌కు ఔటర్ రింగ్ రోడ్ ప్రతిపాదనను రివైజ్ చేసి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వానికి పంపాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఆటోల్లో వెనుక వైపు అధిక ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయంపై డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని డిటిసిని ఆదేశించారు. ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులు, నగర సుందరీకరణ, కిడ్స్ వరల్డ్ నుంచి కలెక్టరేట్ వరకు రోడ్ విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కూడా సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ మోటర్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా ఏడు రోజులలోపు రూ.1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ మెడికల్ ట్రీట్మెంట్ అందించే పథకం అమలులో ఉందని, దీన్ని బాధితులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌పోర్ట్ డిటిసిని ఆదేశించారు. రహ%-%వీర్ పథకం కింద గుడ్ సమరిటన్‌లకు రూ.25 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ పథకాన్ని విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలన్నారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పిస్తా హౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులను తక్షణమే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్నటేకూరు వద్ద ఇటీవల ప్రమాదం జరిగిన చోట పాడైన డివైడర్‌ను వెంటనే నిర్మించాలని సూచించారు. ఓర్వకల్లు రోడ్‌లో 2 కి.మీ. దూరం యూ-టర్న్ కారణంగా వాహనాలు తప్పుగా వెళ్లే పరిస్థితి ఉన్నందున దీని పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

# భగవాన్ శ్రీ బాలసాయిబాబా ఆశ్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభం

## భక్తులకు, అన్నార్తులకు ప్రతిరోజూ ప్రసాదం - హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)**
భగవాన్ శ్రీ బాలసాయిబాబా ఆశీస్సులతో కర్నూలు లోని బాలసాయిబాబా ఆశ్రమంలో బుధవారం నుండి నిత్యాన్నదాన ప్రసాద విరాళ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ట్రస్ట్ చైర్మన్ ఎస్. వినోద్ కుమార్ తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ భక్తులకు, అన్నార్తులకు నిత్యాన్నదానాన్ని నిర్వహించడంతో పాటు, హెచ్ఐవీ బాధితులకు రూ. 2,000 విలువైన అవసరమైన సరుకులు, పౌష్టికాహార కిట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు జెడ్పీ హై స్కూల్ గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య హాజరయ్యారు. బాలసాయిబాబా ట్రస్ట్ చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమం సమాజానికి శుభ పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ సమాజంలో మంచి విలువల్ని పెంపొందించే సేవ అన్నారు.
ప్రతిరోజూ ఉదయం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని భావిస్తోన్న భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని బాలసాయిబాబా కృపకు పాత్రులు కావాలని ఆయన సూచించారు.
కార్యక్రమంలో సుమన్, శశికిరణ్, నరహరి తదితరులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై కోటలో రచ్చబండ





**ఓబులవారిపల్లి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామంలో రాష్ట్రంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం బుధవారం నిర్వహించడంజరిగింది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వై కోట పంచాయతి నందు జరిగినది రచ్చబండ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తుచేశారు,గత జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయి అని ,ఈ ప్రభుత్వం పేదలు అంటే చులకన గా చూస్తుంది అని, నెలల తరబడి ఆఫీస్ లు చుట్టూ తిరుగుతున్నా కూడా పనులు కావటం లేదు అని గుర్తు చేశారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి ఉన్నపుడు మెడికల్ కాలేజీలు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో వచ్చాయని, తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు వైద్యం అందాలని, ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో ఎక్కువ అయ్యాయని, వాటిలో పేదలు ఖర్చు భరించలేరని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేయించారని, ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేయగా, ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రవేట్ పరం చేయాలి అని చూస్తున్నారు కాబట్టి మనం అందరం కలిసి కట్టిగా పోరాడాలి అని గుర్తుచేశారు దానిలో భాగంగా కోటి సంతకాలు చేసి గవర్నర్ కి సమర్పించాలి అని తెలియచేసారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య,కో ఆప్షన్ నంబర్ మౌల,చింతకుంట గురవయ్య, గడ్డం రఘురామయ్య ,గడ్డం వెంకటేష్ ,మల్లెం దేశయ ,మారే సుకుమార్,మాచినేని శంకర ,సూరాల చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు రైతు సంక్షేమం కోసం కృషి

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

## అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 29 కోట్ల 95 లక్షలు చెక్ మంజూరు చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్య సాయి పుట్టపర్తి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అన్నదాతకు అండగా నిలుస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామంలో బుధవారం అన్నదాత సుఖీభవ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. చంద్రబాబు పాలనలో ఏపీలో రైతు రాజ్యం నడుస్తోందన్నారు. గత ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. గత వైసీపీ పాలనలో రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టరాని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు వ్యవసాయాన్ని లాభదాయకంలో తీసుకెళ్లాలన్న ఆలోచనతో ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. వైసీపీ హయంలో వ్యవసాయాన్ని ,రైతాంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో తొలివిడతగా పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు రూ. 7వేలు అందించామని అన్నారు. ప్రస్తుతం రెండవ విడత కింద పీఎం కిసాన్ పథకం కింద నియోజవర్గంలో 44,348 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 29 కోట్ల 95 లక్షల కోట్ల ఆర్థిక చెక్కులను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన పీఎం కిసాన్ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

**రైతుల అభివృద్ధే ప్రధాన ధ్యేయం**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షపాతి అని కొనియాడారు. గత వైసీపీ పాలనలో వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో అన్నదాత కళ్ళలో ఆనందం చూడాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ద్వారా రాయితీ తో మంజూరు అయిన డ్రిప్ ,స్ప్రింకర్లు, వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్ టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు ,సాలెక్కగారి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, సూరి, నియోజవర్గ వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందించాలి

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల బ్యూరో, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు సంపూర్ణ పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం బేతంచెర్ల మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు సంపూర్ణ పోషణలో భాగంగా గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, స్టెంటేడ్ పిల్లలకు కూడా అంగన్వాడి కేంద్రాలలో ఆహారం తినేలా చూడాలని మరియు వారికి
ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వేయించి క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రంలోని హాజరు పట్టిని ఇతర రిజిస్టర్లను పరిశీలిస్తూ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ మరుగుదొడ్లను సుప్రపరుచుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన కిట్లను సమయానికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్లు, మంచినీరు వంటి మౌలిక వసతులు ఉన్నాయా లేదా అని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నారులకు పాఠాలు బోధించారు.

# రీడ్ జూనియర్ కళాశాల పై చర్యలు తిసుకోవాలి

## రీడ్ జూనియర్ కళాశాల కు సెల్ఫ్ సెంటర్అనుమతులు ఇవ్వకడదు

## కాలేజీ ఒక చోట - క్లాసులో ఒకచోట



**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం,నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం లో ఉన్న రీడ్ జూనియర్ కాలేజీ పై చర్యలు తిసుకోవాలని అలాగే కాలేజీ ని విజిట్ చేసి రీడ్ జూనియర్ కాలేజీ కి ఎలాంటి సెల్ఫ్ సెంటర్ ఇవ్వకూడదని విద్యార్థి సంఘాలుగా మంగళవారం నంద్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ కు వినతితిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్వీఎఫ్), ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ (apdsyf), నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (NTF), లు మాట్లడుతు నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం లో ఉన్న రీడ్ జూనియర్ కళాశాలకు కేవలం ఇంటర్మీడియట్ వరకే ప్రభుత్వ అనుమతులు ఉన్న అది చలక డిగ్రీ తరగతులు నిర్వహిస్తూ అలాగే అడ్మిషన్ లు చేస్తున్నారు అని అన్నారు. అంతే కాకుండా కాలేజీ ఒకచోట క్లాసులో ఒక చోట చేబుతున్నారు అని అన్నారు,అలాగే రీడ్ జూనియర్ కాళాశాల యాజమాన్యం ఎలాంటి ఎన్ ఓ సి అనుమతి పత్రాలు లేకుండా ఒకే బిల్డింగ్ లో స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ క్లాస్ లు బోదిస్తున్నారు అని అలాగే విద్యార్థుల నుండి వేలకు వేలు ఆధిక మెత్తంలో ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పిండుతున్నారు అని అవేదన వ్యక్తం చేశారు,అలాగే రీడ్ జూనియర్ కళాశాల కు ఎలాంటి కనిస మౌళిక వసతులు అలాగే ల్యాబ్ టెక్నీషియన్స్ పరికరాలు లేకుండా ప్రాక్టికల్స్ పేరుతో, కాలేజీ పత్రాలు పేరుతో విద్యార్థుల నుండి అనేది రకాల ఫీజులు పేరుతో వసులు చేస్తు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తోక్కిసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రీడ్ కళాశాల పై తక్షణమే చర్యలు తిసుకోవాలని లేని పక్షంలో దశల వారిగా ఉద్యమనికి శ్రీకారం చుడుదామని అన్నారు, ఈ కార్యక్రమం లో నాయకులు బాలకృష్ణ నాయక్, రామ్. అనంద్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ మావోయిస్టు నాయకుడు హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయవిచారణ జరపాలి.

## బూటకపు ఎన్కౌంటర్లు ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం ఆంధ్ర,తెలంగాణ సరిహద్దుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి గ్రామంలో మావోయిస్టు ప్రముఖ నాయకుడు హిడ్మ ఆయన భార్య, మరికొందరు మావోయిస్టులను పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో దుర్మార్గంగా హతమార్చరాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి బీబీ రాముడు ఒక ప్రక్కనలో తెలియజేస్తూ, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ముందుకొచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా 2026 సంవత్సరం మార్చి ఆఖరి నాటికి నక్సలైట్లను మావోయిస్టుల ను అంతం చేస్తామని హత్యాకాండ కొనసాగిస్తూ దేశ పౌరులను చంపుతున్నదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, బూటకపు ఎన్కౌంటర్లు హత్యకాండ ఆపి ఇప్పటికైనా మావోయిస్టులతో శాంతి చర్చలు సంప్రదింపులు జరిపి మావోయిస్టులు ఉంచుతున్న ప్రజా సమస్యలను కొన్నిటిని అయినా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ద

# సంక్షేమ పథకాలపై రైతులకు కరపత్రాలు ద్వారా అవగాహన

## -నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షులు బత్తిన రాజశేఖర్



**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాలలో రైతులకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న స్థానిక టిడిపి నాయకులు అగ్రికల్చర్ అధికారులు బుధవారం పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు బత్తిన రాజశేఖర్,అగ్రికల్చర్ భార్గవి ఆధ్వర్యంలో రైతులకు గురువారం అన్నదాత సుఖీభవ కింద 47 లక్షల లబ్ధిదారుల రైతుల ఖాతాలలో పీఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ ఐదు వేల రూపాయలను కలిపి మొత్తం 7000 రూపాయలను ప్రభుత్వం జమ చేసిందని ప్రతి రైతు ఇంటికి కరపత్రాలు ద్వారా రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని పత్తికొండ నియోజకవర్గాని ఎమ్మెల్యే కెఈ.శ్యాంకుమార్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయ దశరథ్.రామలింగప్ప, పరమేశు,నారాయణ,ఎం.రామన్న,దేవేంద్ర, నరసప్ప,తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు అగ్రసేని హాస్పిటల్లో పుల్లగుమ్మి మంగమ్మను పరామర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం,ఓర్వకల్లు మండలం : పాలకొలను గ్రామానికి చెందిన వైయస్సార్సీపి కార్యకర్త రామచంద్రుడు తల్లి పుల్లగుమ్మి మంగమ్మ అనారోగ్యంతో కర్నూలు నగరంలో అగ్రసేని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.. విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు హాస్పిటల్ కి వెళ్లి మంగమ్మ ను పరామర్శించి ఆమె ప్రస్తుత పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంగమ్మ కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసాను ఇవ్వడం జరిగింది.వారితో పాటు వైయస్సార్సీపి యాక్టివిటీ సెక్రటరీ పాలకొలను రమేష్ తదితర గ్రామ నాయకులు ఉన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి

### -రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్







**జిల్లాలోని 2,06,052 మంది రైతులకు అన్నదాత-సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ.139.71కోట్ల లబ్ది**

**మిశ్రమ, అంతర పంటల మీద రైతులు దృష్టి సారించాలి**

**పంట మార్పిడి విధానాలను పాటించి ఎక్కువ దిగుబడి పొందాలి**

**నీటి వాడకాన్ని తగ్గించి భూసాంద్రతను పెంచాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**బేతంచెర్ల మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**డోన్ శాసనసభ్యులు జయ సూర్య ప్రకాశ్ రెడ్డి**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**
రైతుల సంక్షేమమే ప్రభుత్వ చేయమని రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం, పెళ్లిమర్రి మండలంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 26 సంవత్సరానికి సంబంధించి రెండవ విడత రైతులకు ఖరీఫ్ కు చేయూతగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం, యంబాయి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డోంట్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..... రైతు బాగుంటే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని ఈ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు.

యంభాయ్ గ్రామంలో హార్టికల్చర్ ఎక్కువగా ఉందని ఈ ప్రాంతం మొత్తం గ్రీనరీ తో నిండి ఉంది. యంభాయ్ గ్రామం లాగా ప్రతి గ్రామం కూడా హార్టికల్చర్ వైపు వెళ్లాలని ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. 1994 సంవత్సరం నుంచి తాను రాజకీయాల్లో ఉన్నాను అప్పటినుంచి ఇప్పటివరకు కొంతమంది ముఖ్యమంత్రులు కొంతవరకు పని చేశారని కేవలం గత ఐదు సంవత్సరాల నుంచి మాత్రమే రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.

నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ రాష్ట్రానికి మొదటి కూలీలుగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అధికారమనేది ప్రజలకు పని చేయడానికి ఒక సాధనంగా ఉపయోగించుకోవాలి తప్ప అహంకారాన్ని పదిమందికి చూపించడానికి కాదని మేము నమ్ముతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఉదయం లేచినప్పటి నుంచి ప్రజల గురించి ఆలోచిస్తూ నిత్యం జిల్లాల పర్యటనలు చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వారి అభివృద్ధికి ముందుకు వెళుతుంటారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువ పని చేయాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మీరు వేసిన ఒక ఓటుతో మీరే కాదు మీ పిల్లల భవిష్యత్తు కూడా మార్చేందుకు మేము పనిచేస్తున్నామన్నారు.

నేను ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పేద మహిళలే ఆదర్శంగా తీసుకొని వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళుతున్నానన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ఎంత బాధ పడుతుందో కష్టపడుతూ కుటుంబాన్ని నడుపుతుందని ఈ ప్రభుత్వంలో ఉన్న మాకు తెలుసు అని మహిళల కష్టాన్ని తగ్గించడానికి మేము నిరంతరం పనిచేస్తున్నామన్నారు. గతంలో ఎంతోమంది నాయకులను చూడడం జరిగిందని కానీ రాష్ట్ర భవిష్యత్తును కాపాడే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మన భవిష్యత్తుని మన పిల్లల భవిష్యత్తును కాపాడే నాయకుడు చంద్రబాబు అని 75 సంవత్సరాలు వచ్చిన ఆయన 24 గంటలు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలనే తపనతో ముందుకు వెళుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు 1999 సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ అనే కంపెనీని హైదరాబాద్ కు తీసుకువచ్చి హైటెక్ సిటీ కడితే అప్పుడు కొంతమంది నాయకులు హేళన చేశారని

నేడు ఇంటర్నెట్ వచ్చిందానికి వేలకు వేలమంది నిరుద్యోగులకు ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. అంతకుముందు ఏం ఉద్యోగం చేయాలో కూడా తెలియని మన పిల్లలకు నేడు 140 దేశాలలో మన ఆంధ్రప్రదేశ్ పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు నాయుడు గారి చలవేనన్నారు. గతంలో కంపెనీలు ఏవి రాష్ట్రానికి వచ్చేవి కావని నేడు చంద్రబాబు నాయుడు గారి కృషితో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

కర్నూలు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా చేయడం జరుగుతుందని ఇందుకోసం రిలయన్స్ లాంటి కంపెనీ ఆసక్తి చూపుతూ చూపుతూ ఉందన్నారు.

గతంలో రైతులకు ఎటువంటి సబ్సిడీలు లేవని నేడు సబ్సిడీతో రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడత రైతులకు డబ్బులు వేయడం జరిగిందని నేడు రెండో విడతగా డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 65 లక్షల మంది పిల్లలకు ఈ పథకం వర్తింపజేయడం జరిగిందన్నారు.

గతంలో ఈ పథకం ద్వారా 42 లక్షల మందికి ఇస్తే మేము 65 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేయడం జరిగిందన్నారు.

దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు నేరుగా సిలిండర్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఇలా చెప్పిన ప్రతి మాటను ఎలా నిలబెట్టుకోవాలి అనే తపనతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు.

అమరావతి నిర్మాణాన్ని అద్భుతంగా నిర్మిస్తున్నామన్నారు. పోలవరం పనులు చేస్తున్నాం రాయలసీమ బాగుపడాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. రాబోయేలో రోజులలో ఈ రాయలసీమ ప్రాజెక్టులన్నింటినీ అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు.

మనకోసం మన పిల్లల కోసం పనిచేసేటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరిన్ని కాలాలపాటు సీఎంగా ఉండేందుకు ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు.

చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గారి జోడి కలయికను ఇలాగే కొనసాగించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం ఉండటం వల్ల ఆస్పత్రిలో చేరినటువంటి ఆంధ్రప్రదేశ్ను ఇప్పుడిప్పుడే బయటికి తీసుకు రాగలుగుతున్నామన్నారు.

ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత పరుగులు పెట్టిస్తామని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వానికి మనమందరం సహాయ సహకారాలు ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు చేయూతను అందించాలనే ధృడ సంకల్పంతో పాటు రైతులకు పెట్టుబడి సాయానికి ఇబ్బంది లేకుండా ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా ద్వారా 14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా 6 వేల రూపాయలు మొత్తంగా ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలను మూడ దఫాలుగా అందించడం జరుగుతోందన్నారు. మొదటి విడతలో జిల్లాలోని 2,06,052 మంది రైతులకు అన్నదాత-సుఖీభవ పథకం క్రింద 5 వేలు, పిఎం కిసాన్ పథకం క్రింద రూ.2 వేలు మొత్తంగా రూ.140.57 కోట్లు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బంది లేకుండా చేయూతను ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లా ఎక్కువగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఖరీఫ్ లో 2.36 లక్షల హెక్టార్లలో ఎక్కువగా వరి, మొక్కజొన్న, మిరప, బెంగాల్ గ్రామ్, రెడ్ గ్రామ్ పండిస్తున్నారని, రబీలో 1.90 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, బెంగాల్ గ్రామ్, మిరప, పత్తి పంటలు పండిస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తంలో 40 శాతం మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారన్నారు. రైతులు ఎక్కువగా మిశ్రమ పంటలు, అంతర పంటల మీద దృష్టి సారించాలన్నారు. పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఒకే పంటను పలుమార్లు వేయడం ద్వారా భూసాంద్రత తగ్గి కార్బన్ కంటెంట్, భూమిలోని సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తుందని తద్వారా భూసాంద్రత పెరిగి రైతులకు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో లక్ష ఎకరాల వరకు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు రైతులు అందరూ సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం ఎరువులు పంట పెంపుదలకు వినియోగిస్తున్నారని, మొక్కజొన్న పంటకు ఎనిమిది నుండి పది బస్తాల యూరియా వాడుతున్నారని, వరి పంటకు ఆరు నుండి ఏడు బస్తాల యూరియా వినియోగిస్తున్నారని, అదేవిధంగా హార్టికల్చర్ పంటల కోసం కూడా ఎక్కువ శాతం యూరియా వినియోగిస్తున్నారని యూరియా వాడకాన్ని కూడా తగ్గించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదేవిధంగా నీటి వాడకాన్ని కూడా అవసరం మేరకు మాత్రమే వినియోగించాలన్నారు. రైతులు ఒకేసారి ఎకరాల్లో పంటలు వేయడం ద్వారా తక్కువ గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుందని అలా కాకుండా తక్కువ ఎకరాల్లో మిశ్రమ పంటలు వేయడం ద్వారా అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను కూడా వ్యవసాయానికి జోడిస్తూ ఏ సమయంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఏ సమయంలో ఎంత పంట వేయాలి, భూమికి ఎంత నీరు అవసరం, వాతావరణంలో తేమశాతం ఎంత ఉంది అనే వివరాలను కూడా రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం జరుగుతోందన్నారు. వ్యవసాయ అధికారులు తెలిపే మెలకువలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సాంకేతికతను పాటించడం ద్వారా లాభసాటి వ్యవసాయం చేసే ఆస్కారం ఉంటుందన్నారు. అన్నదాత-సుఖీభవ, పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఇంకా 2,200 మంది లబ్ధిదారులు ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబరు అనుసంధానం అవ్వలేదని వారి వివరాలను కూడా సరిచేసి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఆర్థిక చేయూతను అందజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏ రైతుకైనా సదరు నగదు జమ కాని ఎడల రైతులు ఇబ్బంది పడకుండా రైతు సేవా కేంద్రాలను సంప్రదించిన ఎడల వారికి సదరు నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా రాయితీ పథకాలకు సంబంధించిన వివరాలు కూడా రైతులు తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలకు రాకముందే రైతునని, రైతుల కష్టాలు కూడా తనకు చాలా బాగా తెలుసని తాను కూడా మామిడి, చీనీ పంటలు వేయడం ద్వారా తనకు రైతుల కష్టాలు బాగా తెలుసన్నారు. డోన్ కొండ ప్రాంతమని నీటి కొరత ఎక్కువగా ఉంటోందని, ఎక్కువ శాతం వర్షాధారం మీదనే రైతులు ఆధారపడాల్సి ఉంటుందని, అందుకు గాను గోరుకల్లు రిజర్వాయర్ నుండి 2 నుండి 3 టిఎంసి నీరు అందజేయడం వల్ల నియోజకవర్గానికి నీటి సమస్య ఉండదన్నారు. మార్చి మాసం పూర్తి అయ్యేనాటికి ప్రతి ఇంటికి అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి డోన్ నియోజకవర్గం లోని 35011 మంది రైతులకు 23.63 కోట్ల రూపాయల మెగా చెక్కును మంత్రి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.

---

## ఇమాములు.. మౌజన్ల వేతనాలు నిలిపితే కఠిన చర్యలు

### మసీదు కమిటీ లను హెచ్చరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**
ఇమాములు,మౌజన్ల వేతనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మసీదుల కమిటీలను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రం లోని ఇమాములు, మౌజన్లకు పెండింగ్ వేతనాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం రూ. 90 కోట్లు మొత్తాన్ని ఈనెల12వ తేదీన విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 11 వ తేదిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభికుల హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చి 24 గంటల్లోపే ఇమాములు మౌజన్ల కు వేతనాల చెల్లింపుకు రూ. 90 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జారీ చేసిందన్నారు. నిధులు విడుదల చేస్తూ జీవో జారీ అయిన రోజు రాత్రి నుంచే మసీదుల కమిటీల బ్యాంక్ అకౌంట్లకు ఇమాములు, మౌజన్ల జీతాల మొత్తాన్ని ఆన్ లైన్ ద్వారా నేరుగా బదిలీ చేసామన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల మసీదు కమిటీల అకౌంట్లో జమ అయిన మొత్తాన్ని ఇమాములు, మౌజన్లకు చెల్లించలేదన్న ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని మంత్రి తెలిపారు. వెంటనే మసీదు కమిటీల ప్రతినిధులు వారి అకౌంట్లకు జమ అయిన వేతనాల మొత్తాన్ని వెంటనే తమ తమ పరిధిలోని ఇమాములు, మౌజన్ల కు చెల్లించాలని మంత్రి ఆదేశించారు. అలా చేయని పక్షంలో, మసీదుల కమిటీల పై ఫిర్యాదులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కమిటీలను రద్దు చేయడానికి వెనుకాడబోమని మంత్రి ఫరూక్ ఘాటుగా హెచ్చరించారు.

---

## పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం

### - బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి.





**నంద్యాల బ్యూరో, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణం వివేకానంద ఆడిటోరియంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రామాంజనేయులు, గౌరవ ఆహ్వానితులు జిల్లా అధికారులు టి రుక్సానా బేగం శ్రీ జే రాములు, సౌజన్య బి శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నరసింహారెడ్డి , శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణ మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...నేడు 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 15 సంవత్సరాల క్రితం నంద్యాలలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేదింటి మహిళలను ఆర్థికంగా భలోపేతం చేయాలన్న ఉద్దేశంతో శిల్పా మహిళా సహకార బ్యాంక్ ను స్థాపించారని, నేడు దినదినాభివృద్ధి సాధించి 13వేల మంది మహిళా ఖాతాధారులు, 26కోట్ల రుణాలను పొందడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో లక్షమంది ఖాతాదారులతో 200 కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా భలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే శిల్పా కుటుంబం లక్ష్యంగా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారులువివిధ ప్రయోజనకరమైన అంశాలను తెలియజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార సంఘం అధికారులను ఘనంగా సన్మానించారు.

---

## నంద్యాలలో నవంబర్ 30 న బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్

**వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా**

**నంద్యాల, కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు పాల్గొనవచ్చు.**

**వేదిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియం**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహణలో, బకించంద్ర చటర్జీ వందేమాతరం గీతం వ్రాసి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని, నంద్యాల, కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల స్థాయిలో ఈనెల 30 వ తేదీ, ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్ వివరాలను నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్ లో పోటీలను ఫీడే నిబంధనలకు అనుగుణంగా స్విస్ రౌండ్ పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు, ట్రోఫీలు,పతకాలు ప్రదానం చేస్తారు.
పాల్గొనదలచిన వారు ఈనెల 27వ తేదీ లోపు **www.apchess.org** వెబ్సైట్ ద్వారా ఎంట్రీలు నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్:9010451585.
పవన్ కళ్యాణ్ రెడ్డి టోర్నమెంట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**69లక్షల59 వేలతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు - మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది.
ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.
.ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు. గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలపై వివరమైన చర్చ జరిగింది..జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు.సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.
సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో




నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు . జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 465 డిజి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి. ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 100 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ గారి చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని పీడీఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సి ఎస్ ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు 69 లక్షల 59 వేల రూపాయలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.రఘునందన్ రావు కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ మీటింగ్లో చర్చించిన అంశాలను, సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి ఆడబిడ్డ లకు సారె గా..

**మెదక్ జిల్లా ప్రతినిది నవంబర్ 19( రిపబ్లిక్ న్యూస్**
ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన..సచివాలయం నుండి బుధవారంఅన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు
నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు
మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు
మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో



ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం
ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారుపూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారుమార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు
కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు
వీసీ అనంతరం లికలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో...
మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ......
జిల్లా లో ఉన్న 13 వేల స్వయం సహాయక సంఘాలలో 1, లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని. ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు.ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు
మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు
ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారుప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు ఈ వీసీ లో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల ఆశాకిరణం ఇందిరా గాంధీ సేవలు అజరామరాలు

**ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా కర్నూలులో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు**
**- రాజవిహార్ సెంటర్‌లోని కాంస్య విగ్రహానికి పూలమాలలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 19)**
కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతికి నడిబొడ్డున నిలిచిన వీరవనిత, మునుపటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష మాట్లాడుతూ నిరుపేదల ఆశాకిరణం, భరతమాత ముద్దుబిడ్డ ఇందిరాగాంధీ సేవలు శాశ్వతం అని కొనియాడారు.
దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆమె, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, ఇరవై సూక్తుల ఆర్థిక ప్రణాళిక, అంటరానితనం నిర్మూలనలాంటి కీలక సంస్కరణల ద్వారా పేదలు, రైతులు, చిన్న పరిశ్రమలకు అండగా నిలిచిన విధానాలను ఆయన గుర్తు చేశారు.
తదుపరి, మాజీ ఎమ్మెల్సీ మరియు ఎఐసిసి సభ్యుడు ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ బంగ్లాదేశ్ విమోచనలో ఇందిరాగాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు.
1971లో బెంగాలీలపై పాకిస్తాన్ సైన్యం నిర్బంధాలు, దాడులు చేయగా, లక్షలాది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చినది భారతదేశమనీబీ ఆ సమయంలో దేశాన్ని చాకచక్యంగా నడిపి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేసినది ఇందిరా గాంధీ యే అని ఆయన అన్నారు.ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు ఇందిగాంధీ ఇచ్చిన మాటలను ఆయన స్మరించారుమాఇంటి ఆడపడుచులనే కాదు పక్కింటి ఆడపడుచులకు అన్యాయం జరిగినా నేను ఊరుకోను అని ధైర్యంగా సమాధానమిచ్చిన ఆమె



నిజమైన వీరవనిత అని పేర్కొన్నారు.
కార్యక్రమానికిన ముందుగా, కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజవిహార్ సెంటర్‌లోని ఆమె కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్లు బి. క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నూర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి. మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగిడాల అమన్, డాక్టర్ సుభాన్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, సిటీ ఐఎన్టియుసి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, డాక్టర్ వెంకప్ప, సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి. హైమావతి, ఐఎన్టీయూసీ నాయకులు ఆనందం, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## చదువు సంస్కారం వల్లే జీవితంలో ఎదుగుతారు

**రాయికల్ ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో**
**-జిల్లా ఉద్యోగ ఉపాధి ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్**



**రాయికల్ పట్టణం, నవంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**



చదువు సంస్కారంకు ప్రాధాన్యత ఇచ్చిన విద్యార్థులు భావి జీవితంలో ప్రత్యేకంగా ఎదిగి అనుకున్నది సాధించగలరని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్ అన్నారు
రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పఠనాసక్తిని పెంపొందించుకొని పాఠ్య పుస్తకాలలోని విషయాన్ని అవగాహన చేసుకొని చదవాలని సూచించారుచదువెంత వస్తే అంత యోగ్యత ఉంటుందని విషయపరిజ్ఞానం కలవారు ఉన్నత స్థాయి విజయాలు పొందుతారని అన్నారు మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రమించే తత్వం ఉన్నవారికి నిరుద్యోగ సమస్యలు ఉండవని తెలిపారు విద్యార్థులు ఒక లక్ష్యం సాధించాలనే తపన పట్టుదలతో కృషి చేయాలని కోరారుఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, మండల విద్యాధికారి యస్.రాఘవులు, ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,పి.రాజశేఖర్, పి.రమేశ్,ఎ.పద్మ,ఎ రజిత,యస్.శోభ,రాజమహ్మద్ హాస్టల్ వార్డెన్ భన్సినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డ రోడ్ ప్రమాదంలో రాయికల్ సుతారి ధర్మయ్య మృతి
## సట రియాద్ వారి ఆధ్వర్యంలో అంతక్రియాలు

**-సట రియాద్ కుటుంబానికి సాయం**

**రాయికల్ పట్టణం,నవంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**



నవంబర్ మధ్యలో సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలో ఘోర రోడ్ ప్రమాదంలో జగిత్యాల జిల్లా రాయికల్ సుతారి ధర్మయ్య దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు ఈ సంఘటన ఆయన కుటుంబానికి తీవ్రమైన దుఃఖాన్ని కలిగించిందిసట రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, సౌదీ అంబాసిడర్ తో సమన్వయం చేసి కంపెనీ హృదయ హెచ్ ర్ మేనేజర్ సహాయంతో హైదరాబాద్ నుండి ధర్మయ్య కుటుంబానికి సంబంధించిన అంత్యక్రియల వరకు అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు బాధిత కుటుంబానికి ఉచిత అంబులెన్స్, సంబంధిత అధికారులతో సమన్వయం మరియు ఇతర అవసరాలు సముచితంగా అందించబడ్డాయిసట కోర్ కమిటీ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారుఈ సహాయ సహకారలో పాల్గొన్న జి డబ్ల్యు ఏ సి బృందనికి సట కోర్ కా మిటీ కి రాయికల్ పట్టణవాసులు ధన్యవాదలు తెలిపారుసాటా రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చను సాటా కోర్ కమిటీ సభ్యులు మల్లేశన్, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్తూరి, ప్రీతి చౌహాన్, సునీతఅవినాష్, ముదిగొండ శంకర్, మహ్మద్ నూరుద్దీన్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, దూడం సంజీవ్, పళ్ళికొండ సంజీవ్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిథున సురేష్, యోగేష్ బాబు, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ అస్లాయం ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్, మహమ్మద్ కమిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ వ్యాప్తంగా ఇందిరా గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల డిమాండ్**

**రాయికల్ పట్టణం,**
**నవంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**



ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాయికల్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు దేశానికి ఎనలేని సేవ చేసిన ఇందిరాగాంధీకి కాంగ్రెస్ పార్టీని ముందు తీసుకెళ్లి ఎన్నో విధాలుగా అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లింది ప్రధానమంత్రి హోదాలో ఉండి తన వ్యక్తిగత సిబ్బంది పంజాబ్ కలిస్తాన్ టెర్రరిస్టులతో కుమ్మక్కై ఆమెను చంపడం అవివేకమని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకాలలోఆమెను స్మరించుకోవడం ముఖ్యం కాదని ప్రతి గ్రామంలో ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పట్టణ మండల నాయకులు కోరుతున్నారు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ స్మరించుకునుడే కాదు ఆమె విగ్రహాన్ని తెలంగాణ ప్రతి గ్రామాలు పట్టాలలో ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారుద

## భూపతిపూర్ లో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన
## జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ భోగ శ్రావణి



**రాయికల్ పట్టణం, నవంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలంలో భూపతిపూర్ లో చనిపోయినా మోతె భూమారెడ్డి కుటుంబ సభ్యులను కొమ్ము గంగరాజం తండ్రిరాజనర్సయ్య చనిపోతే ఇందిరాల ఆశాలు తల్లి చనిపోతె వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు అనారోగ్యంతోవున్నా మండల ప్రవీణ్ను పరమర్శించారు రామాజీపేటలో దొడిమెల్లి రాజాం కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్
వెంట బిజెపి నాయకులు రాయికల్ మండలం అధ్యక్షులు ఆకుల మహేష్, మాజీ అధ్యక్షులు అన్నవేని వేణు, సింగల్ వీండో చైర్మన్ ముత్యంరెడ్డి, తీపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కోల శంకర్, నరేంద్రుల రవి,వట్టిమల శ్రీనివాస్, మహేష్, జగన్, రమేష్ రెడ్డి, కంటే భూమేష్,గంగరాజం మరియు తదితరులు వున్నారు.

# రాయికల్ పట్టణంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలు



**రాయికల్ పట్టణం,నవంబర్19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్లో స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతి ఉత్సవాలను రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించరు ఇందిరా గాంధీ నవంబర్ 19 1917లో జన్మించారు ఇందిరా గాంధీ1966లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రజలకు చేరువగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు బ్యాంకుల జాతీయకరణ, పంటల ఉత్పత్తి పెంచటం కోసం హరిత విప్లవాన్ని అలాగే పేదరికం పారద్రోలడానికి గరీబ్ హటావో నినాదాన్ని తీసుకొచ్చి ప్రజలకు మరింత చేరువైంది గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎన్నో గృహాలను నిర్మించి ఇవ్వడం జరిగింది అలాగే సాగునీటి కోసం కాలువలను తవ్వించి ప్రతి మారుమూల ప్రాంతానికి సాగునీరు అందించి పంటల ఉత్పత్తి పెరగడానికి దోహద పడి హరిత విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లారు అలా ఉక్కు మహిళగా పేరు పొందిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి ఉత్సవాలను ఈరోజు రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బాపురపు నరసయ్య మండ రమేష్ శేఖర్ జలంధర్ రెడ్డి నరేష్ జగిత్యాల జిల్లా నాయకులు ముట పెల్లి ఏలేటి రాజేందర్ రెడ్డి, రాజీవ్ నాగరాజ్ షాకీర్ జగదీశ్వర్ రెడ్డి జగిత్యాల జిల్లా యువజన సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ జలపతి సాగర్ రాకేష్ నాయక్ గుమ్మడి సంతోష్, రాకేష్ నాయక్ మల్లేష్ నవీన్ గోపాల్ రాయగల్ పట్టణ పద్మశాలి సంఘ కార్యదర్శికడకుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### .. మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం, నవంబర్ 19,( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కార్యక్రమంలో భాగంగా జీవన్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ఓల్డ్ బస్టాండ్ వరకు ర్యాలీగా సాగారు అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, నాయకులు మాట్లాడుతూ తన స్వగృహాన్ని ఇందిరా భవన్ గా మార్చి ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి 4 దశాబ్దాలుగా నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు, అలాగే దేశంలో ఆహార కొరత తీర్చేందుకు తీసుకువచ్చిన హరిత విప్లవం ఇందిరా గాంధీ అత్యంత ఘనత అని గుర్తు చేశారు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగం చేస్తే స్వాతంత్రం తర్వాత దేశ సమగ్రత ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ఇనుప మహిళా ఇందిరాగాంధీ అన్నారు, చివరి రక్తబోటు వరకు దేశ సమగ్రత కోసం పనిచేసిన ఘనత ఆమెదే నన్నారు, ఇంద్రమ్మ ఇండ్ల పథకం భూసేకరణ భూముల పంపిణీ బ్యాంకుల జాతీయకరణ వంటి పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని నిరుపేదల ఇందిరా గాంధీ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు, ఇంకా గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణం కనుమరుగైందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఇద్దరమ్మా ఆశయాలను కొనసాగిస్తూ ఉచిత రవాణా ఉచిత గృహ విద్యుత్ గృహ పథకాలు అమలు చేస్తుందని అన్నారు, ఇందిరా గాంధీ చూపిన దారిలో నడవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు బి ఆర్ఎస్ కాండువా కప్ప పోయిన బి ఆర్ఎస్ కార్యకర్త - కార్యకర్తను పోలీసులు అరెస్ట్



**రాయికల్ పట్టణం, నవంబర్ 19,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారంలో ఎమ్మెల్యే సంజయ్ వస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్త నరపాక రవీందర్ ఆయనకు గులాబీ కండువా కప్పడానికి ప్రయత్నించాడు, పోలీసులు అతన్ని అడ్డుకొని కండువా పట్టుకున్నందుకు అరెస్టు చేసి బీర్పూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు, తాను ఇప్పటికే బీఆర్ఎస్ లోనే ఉన్నప్పుడు పార్టీ కండువా కప్పితే తప్పేంటని రవీందర్ పోలీసులను ప్రశ్నించాడు, పోలీసులు సమాధానం చెప్పకుండా అతన్ని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి

## చివరి కార్తీకమాసం సందర్బంగా జగిత్యాల జిల్లా గౌడ సంఘం సభ్యులకు వనభోజనాల కార్యక్రమం






**రాయికల్ పట్టణం, నవంబర్ 19,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత పవిత్రమైన కార్తీకమాసం చివరి వారంలో జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ మాదవి లత గౌడ్ దంపతులు భక్తులు లకు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ కార్తీకమాసం శుభ సందర్భంగా నేల రోజుల నుండి భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో భగవంతుని ఆరాధలో నిమగ్నమైన ఉన్న సందర్బంగా భోజనాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు %ంఱ% రామచంద్రం గౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ గౌడ్, రిటైర్డ్ సిఐ రాజమౌళి గౌడు, డాక్టర్ జయంతి గౌడ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ గాయత్రి గౌడ్,సత్యనారాణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్,సాయి గౌడ్,కొత్తకొండ గంగాధర్ గౌడ్,గొల్లపల్లి తిరుపతి గౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ సల్లూరి రాజ గౌడ్

# ధ్వజ స్థంభం, బొడ్రాయి మొదటి వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభం

### విఘ్నేశ్వరుడి పూజతో ఉత్సవాలు ప్రారంభించి గ్రామ పెద్దలు సిద్రాల శ్రీనివాస్ -గ్రామస్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి





**యాలాల..నవంబర్ 19.(రిపబ్లిక్ న్యూస్ ).**
వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లోని ఆంజనేయ స్వామీ దేవాలయ ధ్వజ స్థంభం మరియు బొడ్రాయి వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం గణనాతుడి పూజతో అంకురార్పణ చేయడం జరిగింది. ఈ పూజలో గ్రామ పెద్దలు యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, యాలాల మాజీ సర్పంచ్ రవీందర్, రాపోల్ రాములు, కృష్ణయ్య, పెంద్యాల శివ కుమార్, డాక్టర్ రమేష్, నర్సింగ్,జంబుల నర్సిరెడ్డి, వెంకటయ్య, మహిపాల్, బుర్నపురి నర్సిములు తదితరులు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా గురువారం, శుక్రవారం కూడా పూజలు కొనసాగుతాయని రేపు గురువారం చంద్రం తో అభిషేకం, పూజలు, ఆఖరి రోజు శుక్రవారం నీటి తో బొడ్రాయి కి అభిషేకం పూజలు జరుగుతాయని శుక్రవారం మహాప్రసాద వితరణ ఉంటుందని కావున గ్రామస్థులు అందరూ పిల్లలు, పెద్దలు, ఆడపడచులు, యువకులు, చిన్నా పెద్ద తేడా లేకుండా ఈ ఉత్సవాల్లో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మూడు రోజులు భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



### - పి ఆర్ టి యు నాయకులు








**పాములపాడు నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్:-** ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష డిమాండ్ చేశారు. ఈరోజు నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, వేంపెంట, కొత్త భానకచర్ల, గుండాలనట్టు, భానుముక్కల, చెలిమెల్ల , లింగాల, ఇస్కాల గ్రామాలలోని జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల చేత సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష, ఇతర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి పదోన్నతులు కల్పించాలని, టెట్ నుంచి మినహాయింపు కోసం, విద్యా హక్కు చట్టానికి సవరణ చేయాలని, పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, 30% ఐ.ఆర్. మధ్యంతర భృతి ఇవ్వాలని, సబ్జెక్ట్ టీచర్స్ లకు పదోన్నతులు కల్పించాలని, 2025 బదిలీల్లో బదిలీ అయ్యి రిలీవర్ లేక పాత స్థానాల్లో కొనసాగే వారిని రిలీవర్ తో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని, ఎండిఎస్సి నూతన ఉపాధ్యాయులకు అన్ని రకాల సెలవులను అవకాశం కల్పించాలని, 2026 క్యాలెండర్ ఇయర్ లో ఆప్షన్ హాలిడేస్ వ్యక్తిగతంగా కాకుండా పాఠశాల యూనిట్ గా వాడుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు పాములపాడు సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి హరినాథ్ బాబు, రాష్ట్ర నాయకులు సయ్యద్.ఇబ్రహీం, దామరేకుల.రవి, పి.నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, జిల్లా నాయకులు రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో రైతులకు మరో వరం

## : పీఎం కిసాన్ రెండో విడత నిధులు ఖాతాల్లో జమ

### జిల్లాలో 1.18 లక్షల మంది రైతులకు రూ. 79.72 కోట్లు లబ్ధిబీ రైతుల ఆనందమే లక్ష్యం -కలెక్టర్, ఎమ్మెల్యే, చైర్మన్





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట: నేడు ఎన్టీఆర్ జిల్లాలో పీఎం కిసాన్ పథకం 2025-26కి సంబంధించిన రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, %ఖజజదీ% చైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు.మొదటి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ. 7,000 జమ కాగా, ఇప్పుడు రెండో విడతలో మరో రూ. 7,000 చొప్పున మొత్తం 1,18,629 రైతుల ఖాతాల్లో రూ. 79.72 కోట్లు జమ చేయబడ్డాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మెగా చెక్ కూడా రైతులకు అందజేయబడింది. కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి పథకాలు కీలకమని, రైతులు ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రోన్లు, జీవ ఎరువులు, పశుపోషణ వంటి పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఆదాయాన్ని పెంచ వచ్చని సూచించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేసే చేయూతలను సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా సేంద్రియ వ్యవసాయం, యాంత్రీకరణ, ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలని రైతుల కు సూచించారు. %ఖజజదీ% చైర్మన్ నెట్టెం రఘురాం రైతుల సంక్షేమం కోసం పథకాలు అమలులో ఉంటాయని, విపత్తుల సమయంలోనూ ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా మొత్తం రైతు సేవా కేంద్రాల్లో, జిల్లా అధికారులు, %=ఱూ%లు, %ూూజూ% చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని పథకం కార్యకలాపా లను పర్యవేక్షించారు.

## పెద్దవాగు పై ఇటిక్యాల రామారావు పల్లె మధ్యలో నిర్మిస్తున్న

# "బ్రిడ్జి" ఎప్పుడు పూర్తవుతుంది

### రామారావు పల్లె యువజన నాయకుడు దయ్యాల రమేష్ డిమాండ్







**రాయికల్ పట్టణం,నవంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల్ రామారావ్ పల్లి మధ్యన నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పూర్తికాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 9 కోట్ల రూపాయలతో ఫిబ్రవరి 8 -2022 నాడు ప్రారంభించిన ఇంతవరకు పూర్తికాలేదు భూపతిపూర్ ఎక్స్ రోడ్ నుండి ముటపల్లి ఇటిక్యాల పెద్దవాగు పై రామారావు పల్లెకు పోయే మార్గామధ్యమున పెద్ద బ్రిడ్జిని నిర్మిస్తున్నారు కానీ కాంట్రాక్టర్ అలాశత్వము వల్ల పనులు పూర్తి కాలేదు కేవలం "బిడ్జినుండీ రామారావు పల్లె వరకు రోడ్డు మాత్రం వేశారు" "బ్రిడ్జి పనులు మాత్రం మార్చిపోయారు" కేంద్ర ప్రభుత్వం నిధులతొ నిర్మిస్తున్న ఇట్టి బ్రిడ్జి పనులు కాంటాక్టర్ పూర్తి చేస్తే రవాణా సాకర్యము ఏర్పడుతుంది ఇది ఇలా ఉండగా భూపతిపూర్ ముట పెల్లి ఇటిక్యాల్ రామారావు పల్లె వరకు రోడ్డు మాత్రం పూర్తయింది కానీ ఇట్టి రోడ్డును రామారావుపల్లె నుండీ సాతారం వరకు కిలోమీటర్ నర పెంచితే రాయికల్ నుండీ మెట్పల్లి పోయే ప్రజలకు 5 కిలోమీటర్ రోడ్డు మార్గం తక్కువ కాగలదు ఈ విషయమై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదు అని ఆ గ్రామ యువజన నాయకుడు దయ్యాల రమేష్ ఆరోపించారు ఎందుకంటే రాయికల్ నుండి ఇటిక్యాల్ మీదుగా రామారావు పల్లె సాతారం మీదుగా మెట్ పెల్లి పోవాలంటే 5 కిలోమీటర్లు దూరం మోటార్ వాహనాలకు, సైకిల్ మోటార్ వాళ్లకు రోడ్డు మొత్తం తక్కువ వస్తుంది అదికాక గుండంపెల్లి గ్రామాలకు కూడా వెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు రోడ్ మార్గం తక్కువ కాగలదు అందుకే మండల బిజెపి నాయకులు అధ్యక్షులు ఆకులమహేష్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవిందు్కు తెలపాలని గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్నప్పుడు కవిత మేడం ఈ బ్రిడ్జిని కావాలని కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరి చేసారు తప్పనిసరిగా ఈ విషయంలో రామరవు పల్లి నుండి సాతారాము వరకు రోడ్డు నిర్మించినట్లయితే ప్రజలకు ప్రయాణ వ్యయం తగ్గుతుంది ఒక కిలోమీటర్నారా రోడ్ వేస్తే 5 కిలోమీటర్లు దూరము తగ్గుతుంది తప్పనిసరిగా నిజమబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు రోడ్డు తప్పనిసరిగా వేయించాలని ఆ గ్రామ యువజన నాయకులు దయ్యాల రమేష్ కోరారు
ఇలా ఉండగా భూపతిపూర్ ఎక్స్ రోడ్ నుండి మూట పెల్లి ఇటిక్యాల్ మధ్యలో మొన్నటి వర్షాలతో కల్వర్టులు పూర్తి చెడిపోయింది నాసీ రకం తో నిర్మించడం వల్ల అట్టి రోడ్డు చెడిపోయాయని ఇప్పటికైనా ఇంజనీరి%శీ%గ్ అధికారులు దగ్గరుండి అట్టి రోడ్లను కలవరాట్లను నిర్మించాలని ప్రజల కోరుతున్నారు

# ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవు

## -జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ నియోజకవర్గం పరిధిలోగల ఆందోళన ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో గల మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో ప్లాస్టిక్ నివారణ అరికట్టేలా చర్యలు తీసుకునే విధంగా పలు షాపులను తనిఖీ చేస్తున్న సందర్భంలో ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న షాపును నిర్ధారించి షాప్ లో కొన్ని ఎక్స్పైర్ అయినటువంటి వస్తువులు తిను బండారాలను అమ్ముతున్నట్టు మున్సిపల్ సిబ్బంది ఎంక్వయిరీలో తేలడంతో జోగిపేట పట్టణంలో గల ఏ షాప్ లో నైనా ప్లాస్టిక్ వాడొద్దు ఎక్స్పైర్ అయినటువంటి వస్తువులను అమ్మకూడదు అని చెబుతూ ప్లాస్టిక్ వాడినటువంటి ఒక షాపులో ఈరోజు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు షాప్ యాజమాన్యానికి 2500 జరిమానా విధించడం జరిగింది ఇలాగే కొనసాగితే షాప్ ను సీజ్ చేయడం జరుగుతుందని అదేవిధంగా జోగిపేట పట్టణంలో అందరూ జాగ్రత్తగా ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నాకు జాగ్రత్తలు తీసుకొని ఎక్స్పైర్ అయినటువంటి వస్తువులను నమ్మకుండా చూడాలని ఒకవేళ మాకు కానీ మా సిబ్బందికి కానీ ఎవరైనా ప్రజల ఫిర్యాదు మేరకు ఎంక్వయిరీ చేస్తే ఒకవేళ వాడినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు జరిమానాలు విధించడం షాపులనుసిజ్ చేయడం కచ్చితంగా చర్య తీసుకోవడం తప్పదని మున్సిపల్ ఆఫీస్ నుంచి విన్నవిస్తూ అందరూ జాగ్రత్తగా షాప్ లలో ప్లాస్టిక్ వాడకుండా తగు చర్యలు తీసుకొని మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తారని మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఒక మాటలో చెప్పారు

# ఘనంగా పురుష దినోత్సవం



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్**

మండలంలోని పెద్ద కొండా మరి పంచాయతీ కోటూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం పురుష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలల్లోని పురుష ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయులు శాలువాలు పూలమాలలతో సన్మానించారు ఈ సందర్భంగా సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ప్రసంగిస్తూ ఐక్యరాజ్యసమితి నిర్ణయించబడిన మేరకు ప్రతి సంవత్సరం నవంబర్ 19న పురుష దినోత్సవాన్ని జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు ముఖ్యంగా పురుషులు కొవ్వొత్తుల కరిగిపోతూ కుటుంబానికి సమాజానికి వెలుగునిస్తున్నారని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లాపురం మురళి ప్రసంగిస్తూ పురుషులకు ఒక దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించడం మహిళా ఉపాధ్యాయులు సన్మానించడం సంతోషించదగ్గ విషయం అన్నారు అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులు పురుషుల గొప్పతనాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహిన్, తేజస్విని ఉషారాణి, బాబు రమేష్ ,రమణమ్మ, శివకుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాలు క్రమబద్ధీకరించుకోండి



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్**

పుంగనూరు మున్సిపాలిటి పరిధిలో అనధికార నిర్మాణాలు, అనుమతికి మించిన నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు వచ్చే ఏడాది మార్చి 11 లోపు ఆన్‌లైన్ ద్వారా రూ.10 వేలు రుసుము చెల్లించి, ధరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాదేశాల మేరకు క్రమబద్ధీకరణ చేసుకోని వారికి అనుమతులు మంజూరు చేయడం జరగదన్నారు. బిపిఎస్ పథకంలో ధరఖాస్తు చేసుకోని వారికి తగిన అపరాద రుసుము 100 శాతంతో నిరంతర తప్పుగా భావించి వసూలు చేస్తామన్నారు. అలాగే నిర్మాణాల బిల్డర్లను, డెవలెపర్‌లను బ్లాక్ లిస్టులో పెడుతామని కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి అక్రమ నిర్మాణాల భవన యజమానులు తక్షణమే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు టౌన్‌ప్లానింగ్ విభాగంలో సంప్రదించాలన్నారు.

# నందిగామలో సాయిజయంతి వేడుకలు ఘనంగా

## - 2 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని గీతా మందిరం శ్రీ భగవాన్ సత్యసాయి మందిరంలో బుధవారం భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విశిష్ట అతిథిగా హాజరయ్యారు.జయంతి ఉత్సవాలలో భాగంగా చిన్నారులు సమర్పించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభలోని భక్తులను ఆకట్టు కున్నాయి. సత్యసాయి సందేశాలు, సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రతిబింబిం చేలా పిల్లలు ప్రదర్శించిన నృత్యకళలను ఎమ్మెల్యే సౌమ్య మహిళా మణులతో కలిసి వీక్షించారు. తరువాత భగవాన్ శ్రీ సత్యసాయి సేవ కమిటీకి ఎమ్మెల్యే రూ. 2 లక్షల విరాళాన్ని స్వయంగా అందజేశారు. ఆమె చేసిన ఈ సహాయానికి సభలో హర్షధ్వా నాలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య "భగవాన్ శ్రీ సత్యసాయి జీవితం ప్రేమ, శాంతి, సేవలకు ప్రతీక. సమాజ హితానికి ఆయన చేసిన సేవలు యుగయుగాల పాటు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస వంటి విలువలను ప్రజల్లో నాటడంలో సత్యసాయి చేసిన సేవలను స్మరించారు.జయంతి వేడుకల సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులు, మహిళా బృందాలు, సాంస్కృతిక కళాకారులతో కళకళలాడింది. భజనలు, మాతృపూజ, సేవా కార్యక్రమా లతో వేదిక ఆధ్యాత్మిక వాతావరణంలోనిండిపోయింది.మొత్తం గా, నందిగామలో నిర్వహించిన సత్యసాయి 100వ జయంతి వేడుకలు ఆధ్యాత్మికత, సేవా భావం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచాయి.

# పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ

# రెండవ విడత నిధుల విడుదల

## మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ

**శ్రీ సత్యసాయి ధర్మవరం రూరల్, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** ధర్మవరం రూరల్ మండలం, గొట్లూరు గ్రామంలో పీఎం కిసాన్%-%అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి గార్లతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

**రైతుల ఖాతాల్లోకి రూ.3,70,000 కోట్లు నేరుగా జమ**

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి చారిత్రాత్మక పథకాలను అమలులోకి తీసుకువచ్చారని, గత పదేళ్లలో 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి 20 విడతల్లో రూ.3,70,000 కోట్లు నేరుగా జమ చేసినట్టు తెలిపారు. ఇవాళ కోయంబత్తూరులోంచి ప్రధాని 21వ విడతగా మరో రూ.18,000 కోట్లను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేయడం దేశవ్యాప్తంగా వ్యవసాయం పట్ల ప్రభుత్వం చూపుతున్న అంకితభావానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ఆర్థిక సమస్యల మధ్య కూడా రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే రూ.6,000కు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందడుగువేసి రూ.14,000 అందిస్తూ ఏడాదికి రైతుకు మొత్తం రూ.20,000 ఇవ్వడం ద్వారా, అన్నదాతకు గౌరవం ఇవ్వడం తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈరోజు రెండవ విడత కింద కేంద్రం రూ.2,000, రాష్ట్రం రూ.5,000 చొప్పున మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు.



వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం పెరిగి పంటాల ఉత్పత్తి, మార్కెట్ అవకాశాలు, ధరల అన్ని రంగాల్లో ఫార్మర్ పెండ్లి మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు ఏడాదికి రూ. 20 వేలు**

హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ భారతదేశంలో 75 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న ఈ పరిస్థితుల్లో రైతుల కష్టాలను గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ తొలకరి వర్షం పడిన వెంటనే పంట పెట్టడానికి అవసరమైన పెట్టుబడిని వెంటనే అందించాలని తీసుకున్న నిర్ణయం వల్లే ఇవాళ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాల రూపంలో రైతులకు ఏడాదికి రూ. 20 వేలు నేరుగా అందుతున్నాయని తెలిపారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకొని అతని చేతికి సకాలంలో నిధులు అందించడం ప్రభుత్వ ధర్మమన్నారు.

**"సూపర్ సిక్స్" పథకాలు ప్రజల్లో కొత్త నమ్మకం**

ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూగత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ పరిస్థితుల నుంచి ప్రజలను బయటకు తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన "సూపర్ సిక్స్" పథకాలు ప్రజల్లో కొత్త నమ్మకం నింపాయని చెప్పారు. అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజునుంచే పీఎం కిసాన్%-%అన్నదాత సుఖీభవ పథకం అమలు ప్రారంభించిందని, మొదటి విడతలో రూ.7,000, ఇప్పుడు రెండవ విడతలో మరో రూ.7,000 రైతులకు చేరుతున్నదని తెలిపారు. ఈ డబ్బులు రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించకపోయినా, వారి జీవితంలో తప్పకుండా సహాయపడే బలమైన చేయూత అవుతుందని వ్యాఖ్యానించారు.

**వేలాది మంది రైతులకు ఈ నిధులు అండగా నిలుస్తాయి**

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖంగా ఉంటేనే రాష్ట్రం సుఖంగా ఉంటుంది అన్న భావనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ ఏడాది మొదటి విడత కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000, కేంద్రం రూ.2,000 చొప్పున రైతుల ఖాతాల్లో 7,000 జమ చేసినట్టు, అదే విధంగా ఈరోజు రెండో విడత కింద కూడా 7,000 అందుతున్నట్టు పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని, ధర్మవరం నియోజకవర్గంలో వేలాది మంది రైతులకు ఈ నిధులు అండగా నిలుస్తాయని అన్నారు. రైతుల ప్రతి సమస్యను ప్రభుత్వమే ప్రత్యక్షంగా కనిపెట్టుకుని పరిష్కరించే దిశగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు.ధర్మవరం నియోజకవర్గం రైతులకు ఈ నిధుల విడుదల పెద్ద స్థాయి ఉపశమనం కలిగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ రమణా నాయక్, ఏడి లక్ష్మానాయక్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ముస్తఫా, ఆర్ ఎస్ కె సిబ్బంది, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, వైస్ చైర్మన్ అయ్యప్ప, ఏపీ స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, గొట్లూరు సర్పంచ్ పిట్ట నరసమ్మ, బిజెపి రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ 2వ విడుత చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## 371మంది రైతులకు రూ.24.73 లక్షల సాయం -అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం అందుతుందన్న ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**

అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నారాయణపురం పంచాయతీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నేతలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన 371 మంది రైతులకుగాను 24 లక్షల 73 వేల రూపాయల మెగా చెక్కును రైతులకు ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులకు ట్రాక్టర్, డ్రిప్పులను సబ్సిడీ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మాది రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఇందులో మొదటి విడతలో 7 వేలు అందించామన్నారు.



ఇందులో రాష్ట్ర వాటా కింద 5 వేల, పీఎం కిసాన్ కింద 2వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండవ విడుతలో కూడా 7 వేల రూపాయలు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. నేరుగా రైతుల అకౌంట్లో ఈ డబ్బు జమ అవుతుందన్నారు. రైతు అనే ప్రతి వ్యక్తికి అన్నదాత సుఖీభవ పథకం అందుతోందన్నారు. పార్టీలు, కులాలు ఎక్కడా చూడటం లేదన్నారు. వచ్చే డిసెంబర్, జనవరిలోగా మూడో విడత కింద 6వేల సాయం కూడా అందిస్తామని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చామన్నారు. హార్టికల్చర్ లో జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ మార్చామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువను వందరోజుల్లోనే వెడల్పు చేసి చూపించమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు మేలు చేసే విధంగా ట్రాక్టర్లు, డ్రిప్పు పై 18శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించారన్నారు. సోలార్ కూడా సబ్సిడీపై అందిస్తోందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మరింత సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా హార్టికల్చర్ తోటల పెంపకానికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ఎవరికైనా అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం అందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు కాపాడవలసిన

# బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది






## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**

తరతరాలుగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు మరియు మన వారసత్వంను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు -2025లో భాగంగా హెరిటేజ్ వాక్ ను నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

**ఒత్తిడి నుండి ఆరోగ్యవంతమైన జీవతం**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెరిటేజ్ వాక్ మార్గంలో వారసత్వ నడక మార్గములోని కలెక్టరేట్, విక్టోరియా హాస్పిటల్, ఆర్ట్స్ కాలేజ్, జైల్, టవర్ క్లాక్, పీస్ మెమోరియల్ హాల్, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల మార్గాన్ని సందర్శించడం అభినందనీయమన్నారు. వృత్తి, ఉద్యోగ పని ఒత్తిడి నుండి



శారీరకంగాను, మానసికంగాను ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యవంతమైన జీవతం గడపాలంటే మన నిత్య జీవితము కోసం తగిన సమయం కేటాయించాలని పేర్కొన్నారు. అనంతపురము నగర మధ్య భాగాన ఉన్న పాత జైల్ 1882 సంవత్సరంలో ప్రారంభం కాగా, ఇది బ్రిటిష్ కాలపు కారాగార నిర్మాణ శైలికి ప్రతిబింబంగానూ, భారత స్వతంత్ర్య పోరాట కాలంలో రాయలసీమ స్వతంత్ర్య నిర్బంధ కేంద్రంగా ప్రాచుర్యం పొందిన ఈ జైల్ మన దేశ స్వాతంత్ర్య%శీ% వచ్చిన అనంతరం కొన్ని సంవత్సరాల తరువాత మూసివేయబడింది. అయితే హీనమైన స్థితిలో ఉన్న ఈ కట్టడమును 143 సంవత్సరాల తరువాత జిల్లా కలెక్టర్ వారు ప్రజల సందర్శన కొరకు పునరుద్ధరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఈ జైల్ ను తీర్చిదిద్దారు. ఈ హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ చారిత్రక కట్టడాల గురించి ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనల శాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.స్వామి నాయక్, జిల్లా పర్యాటక శాఖాధికారి జయకుమార్ బాబు, డిఈఓ ప్రసాద్ బాబు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ డి.పావని, డీఆర్డీఏ పిడి శైలజ, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ అనిల్ కుమార్, ఇంటాక్ కన్వీనర్ రామకుమార్ మరియు సభ్యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విలియంపేటలో సీసీ రోడ్ల పనులపై ఎమ్మెల్యే తాతయ్య సమీక్ష



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట 14వ వార్డులో CRDA మరియు 15వ ఫైనాన్స్ నిధులతో సుమారు రూ.30 లక్షల వ్యయంతో కొనసాగు తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా సందర్శించి పరిశీలించారు. రహదారి నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలిగే సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రజా వసతుల అభివృద్ధిలో రాజీ లేదని, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు సూచించినట్లు సమాచారం. ఈ పరిశీలన కార్యక్రమంలో కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, %చీరా ణజ% కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెలకొండయ్య, టిఎన్టియుసి నాయకులు కర్ల జోజి, విలియంపేట టిడిపి అధ్యక్షులు మల్లెల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను వెట్టి చాకిరీ రహితంగా మార్చుతాం : కలెక్టర్ లక్ష్మీశ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 19: (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లాను వెట్టి చాకిరీ రహిత జిల్లాగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో జరిగిన వెట్టి చాకిరీ నిర్మూ లన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయిలో నిఘా, పర్యవేక్షణ సంఘం (విజిలెన్స్ %ం% మానిటరింగ్ కమిటీ) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీకి కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, జాయింట్ కలెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తా రని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, పీడీ డిఆర్డిఏ, పీడీ డ్వామా, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా న్యాయ సేవల ప్రాధికార ప్రతినిధులు, పోలీస్ శాఖ ప్రతినిధులు, ఇద్దరు సామాజిక కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ముగ్గురు సభ్యులు కమిటీలో ఉంటారని చెప్పారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల లో వెట్టి చాకిరీ బాధితులను గుర్తించడం, వారి పునరావా సానికి సూచనలు ఇవ్వడం, అలాగే బాధితులపై దాఖలైన ఋణ కేసుల్లో వారి తరఫున నిలబడటం ఈ కమిటీ బాధ్యతగా పేర్కొన్నారు.వెట్టి చాకిరీ కొనసాగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. చట్టాన్ని కఠినంగా అమలు చేసి, జిల్లాలో ఇటువంటి అన్యాయ పద్ధతు లకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నోడల్ అధికారి %ం% కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి.ధనలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, డిఆర్డిఏ పీడీ నాంచారరావు, డిపిఓ లావణ్య కుమారి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రియాంక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ కీర్తి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సిఐ సతీష్ కుమార్ హత్య కేసు: దోషుల అరెస్ట్ కోసం యువజన కూటమి డిజిపికి మెమోరాండం సమర్పణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** తిరుపతి: శ్రీవారి పరకామణి కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న తిరుపతి విజిలెన్స్ సిబ్బంది సిఐ సతీష్ కుమార్‌ను అతి దారుణం గా హత్య చేసిన ఘటనకు ఐదు రోజులైనప్పటికీ, దోషులను ఇంకా పట్టుకోవడం జరిగింది లేదు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర టిడిపి యువజన విభాగం ఈ రోజు మంగళగిరి డీజీపీ కార్యాలయంలో వెళ్లి మెమోరాండం సమర్పిస్తూ, కేసును సీబీఐకి అప్పగించి న్యాయం తక్షణం జరగాలని కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు సుమన్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, నందిగామ నియోజకవర్గ శాలివాహన కమ్యూనిటీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, తొగటి నరేంద్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. యువజన కూటమి పేర్కొన్నదేమిటంటే: "ఒక నిజాయితీ గల ఆఫీసర్ని చంపి కేసును తారుమారు చేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. తక్షణంగా దోషులను అరెస్ట్ చేసి, కుటుంబానికి న్యాయం జరగాలి."

## గుండెపోటుతో వికలాంగుడు మృతి.



**ఓబులవారిపల్లి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం ఓబులవారిపల్లెలో బుధవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఓబిలి యంగనూరి గంగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు వయసు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని, ఆయన వికలాంగుడని రెండు కాళ్లు లేవని నడవలేని స్థితిలో కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారని అయినా ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని అనుకోకుండా ఈ హఠాత్పరిణామం సంభవించినదని వారున్నారని %ఆ%తెలియజేశారు ఆవేదన వ్యక్తం చేశారు ఆయనకు కొడుకు కూతురు ఉన్నారని తెలియజేశారు స్థానిక సర్పంచ్ నూక జయపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ గంగన్న గారి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆయన భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు

## రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు

### విశాఖ స్టీల్‌పై చంద్రబాబుకు అసహనం ఎందుకో

### మీడియా సమావేశంలో మండిపడ్డ వైకాపా నేత బొత్స

విజయనగరం,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్‌పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు.

## మల్లాపురం-ఇందుగుపల్లి మేజర్ కాలువకు పూడికతీత ప్రారంభం

### రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం మల్లాపురం వద్ద నుండి ఇందుగుపల్లి వైపు ప్రవహించే మేజర్ కాలువలో భారీగా పేరుకుపోయిన తూటికాడలు, సిల్ట్ సమస్యలను తీర్చేందుకు పూడికతీత పనులను ప్రారంభిం చారు. కాలువ చివరిప్రాంతాలైన మల్లాపురం, ఇందుగుపల్లి, రామచంద్రాపురం గ్రామాల పొలాలకు నీరు చేరక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, రైతులు మరియు రైతు నాయకులు ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కు తెలియజేశారు. రైతుల ఆవేదన పై వెంటనే స్పందించినఎమ్మెల్యే, నీటి సంఘం అధ్యక్షులుమేదూరి రమేష్‌కు పూడికతీత పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. దాంతో మిషన్ఏర్పాటు చేసి, బుధవారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పూడికతీతను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే పంట సీజన్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగినంత నీటిని అందించేలా చర్యలు తీసుకుంటాం" అన్నారు.కార్యక్రమంలో %చీరా% శాఖ %జుజు, ణజు,"రాజు% అధికారులు, డిసి కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాల రావు, వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, కొరాది రాంబాబు, చావానాగేశ్వరరావు, మొల కృష్ణారావు, అలసకాని నవీన్, గుత్త నాగేశ్వరరావు, పల్లెబోయిన నాగరాజు, అత్తులూరి కృష్ణతో పాటు పలు గ్రామాల రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### - రూపానందరెడ్డి



**ఓబులవారిపల్లి నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం జరగనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కరూపానంద రెడ్డి ప్రజలకు బుధవారం ఓ ప్రకటన ద్వారా పిలుపు నిచ్చారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ముక్క రూపానంద రెడ్డి ఫౌండేషన్ మరియు శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి జిల్లా అంధత్వ నివారణ సంస్థ,అన్నమయ్య జిల్లా సమయుక్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం రైల్వేకోడూరు నందు హెచ్ ఎం ఎం హై స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ వైద్య శిబిరంలో నిపుణులైన డాక్టర్లు పాల్గొంటున్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు కంటి సమస్యలలో దగ్గర చూపు దూరపు చూపు సమస్యలు ఉంటే ఉచితముగా పరిశీలించడమని అలాగే కంటిపొర అంటే శుక్లాం ఉన్న ఎడల వారికి ఉచిత భోజనము రానుపోను ప్రయాణ ఖర్చులు ఇవ్వడమే కాకుండామరియు ఉచిత కంటి ఆపరేషన్ చేస్తామన్నారు ఒకవేళ గ్లకోమా రెటీనా కార్నియా ఇతర దృష్టిలోపాలు ఉన్న యెడల తదుపరి పరీక్షల విషయంలో తగిన సలహాలు ఇచ్చదమన్నారు మూర్ఛ వ్యాధి మూత్రపిండాలు దీర్ఘకాలికవ్యాధులు ఉన్నవారు మెడికల్ మరియు ల్యాబ్ రిపోర్ట్ లను వైద్య శిబిరంలో డాక్టర్లకు చూపించాలన్నారు ఈ వైద్య శిబిరానికి హాజరయ్యే అందరూ తప్పక కోవిడ్ 19 జాగ్రత్తలు పాటించాలి అన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు నమస్కారములు. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో శ్రీ వెంకటేశ్వర అరవింద ఆసుపత్రి తిరుపతి వారు మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అన్నమయ్య జిల్లా సంయుక్తంగా నిర్వహించు ఉచిత కంటి వైద్య శిబిరం రైల్వే కోడూరు హెచ్ ఎం ఎం హై స్కూల్ నందు నిర్వహించడం జరుగుతున్నది. కావున నియోజకవర్గంలోని ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాను.

## నందిగామ రైతుల కోసం పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ: రాష్ట్రంలోని రైతులు పిఎం కిసాన్ %-% అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు విడుదల కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామ పాత బస్టాండ్ సెంటర్, బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ, పశువర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అలాగే రైతులతో కలిసి భోజనం చేశారు. నందిగామ నియోజక వర్గంలోని 30,216 మందిరైతుల ఖాతాల్లో రెండో విడతగా సుమారు ?20.42 కోట్లు జమ చేయబడినట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు. ఇందులో కేంద్రం వాటా ?2,000, రాష్ట్ర వాటా ?5,000 గా ఉండి, ఒక్కో రైతు ఖాతాలో మొత్తం ?7,000 చొప్పున జమ చేయబడింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం లో భాగంగా, పథకం ద్వారా ఆధునిక వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగా లకు ప్రోత్సాహం, వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సరైన మార్కెట్ ధర, ఆర్థిక మద్దతు వంటి ముఖ్యసేవలను రైతులకు అందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్థానిక పార్టీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ శివనాథ్ వివరించినట్లు, త్వరలో దివిసేని వెంకటరమణ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం కూడా రైతుల కోసం అందుబాటులోకి వస్తుంది.

## మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ





**గుత్తి నవంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర బుధవారం వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన లభించింది.ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి హాజరై వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు యువత హాజరై సంతకాలు చేశారని ఈ స్పందన చూసి అయిన ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి ప్రైవేటీకరణ ని విరమించుకోవాలని లేకుంటే ముందుముందు పెద్ద కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వంకు కక్ష సాధింపులు తప్ప పరిపాలన పై దృష్టి పెట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు (క్షుణ్ణ) మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వన్నూర్ బి,ఎంపీపీ విశాలాక్షి ,సీనియర్ నాయకులు మాజీ పట్టణ, మండల కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి, మరియు విద్యార్థులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

### నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు -ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ

హైదరాబాద్,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెంబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

# జయరాజ్ స్టీల్ పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి






**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)** మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు రోడ్లు కాలువలు మౌలిక వసతులు కల్పించాలి,బుధవారం ఓర్వకల్లు మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ మధుసూదన్ రామకృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమల హబ్బు పేరుతో 30 వేల ఎకరాలకు పైగా రైతుల భూములను తీసుకుని 10 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు అనేకమంది రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో మరియు స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు సాగు దారుల న్యాయమైన నష్టపరిహారం చెల్లించి వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వ్యవసాయ కార్మికులకు వృత్తిదారులకు పునరావాసం కల్పించాలని ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా రైతులు వ్యవసాయ కార్మికులను చదువుకున్న నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని విమర్శించారు వచ్చిన పరిశ్రమలు సోలార్ జయరాజ్ స్టీల్ రక్షణ పరిశోధన కేంద్రం ఎయిర్పోర్ట్ ఇతర పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలు బీహార్ రాజస్థాన్ ఛత్తీస్గడ్ బెంగాల్ హర్యానా తదితర కార్మికులను తెచ్చి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతను విస్మరించారని జయరాజ్ స్టీల్ పరిశ్రమలో గతంలో ఆందోళన చేయగా సీపర్ పోస్టులు సెక్యూరిటీ గార్డ్ పోస్టులు ఇచ్చారని అన్నారు ఇప్పటికైనా భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం స్థానిక పరిశ్రమలు స్టీల్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా గ్రామాలలో రోడ్లు మురుగునీటి కాలువలు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని వికలాంగులు వితంతువులు వృద్ధాప్య పింఛన్లను పునరుద్ధరించాలని ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు నాగరాజు బొజ్జన్న శ్రీరాములు శివకుమార్ హరి రవికుమార్ భూములు కోల్పోయిన రైతులు నిరుద్యోగ యువత పాల్గొన్నారు

# పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే





**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు,తుగ్గలి మండలం ఎర్రగుడి గ్రామంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులు ఎర్రగుడి రైతు సేవ కేంద్రం ఆవరణలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు మహిళ రైతులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెకు ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడతగా రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలు కేంద్రం వాట 2000 రూపాయల కలుపుకుని రైతుల అకౌంట్లో ?7,000 జమ చేస్తున్నామని అన్నారు. పత్తికొండ నియోజకవర్గం లో 54 వేల 774 మంది రైతులకు

27.387 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని కానీ కుటుంబ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రైతులకు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పరికరాలు సబ్సిడీ కింద అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజశేఖర్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు

# పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు, ఓర్వకల్లు మండల గ్రామంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులు ఓర్వకల్లు మండల గ్రామాల రైతు సేవ కేంద్రం ఆవరణలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు మహిళ రైతులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రారంభించారు . పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడతగా రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలు కేంద్రం వాట 2000 రూపాయల కలుపుకుని రైతుల అకౌంట్లో ?7,000 జమ చేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని కానీ కుటుంబ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రైతులకు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పరికరాలు సబ్సిడీ కింద అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలోఓర్వకల్లు టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు

# పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు

### ఉప ముఖ్యమంత్రి కు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి గారు కృతజ్ఞతలు

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం



పుట్టపర్తి**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సాస్కీ పథకం నుంచి రూ.35 కోట్ల నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి ప్రల్లె రఘునాథ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రహదారి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. శ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో బుధవారం మధ్యాహ్నం ఇరువురు నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అమడుగూరు, బుక్కపట్నం, కొత్త చెరువు, నల్లమడ, ఓబుల దేవర చెరువు తదితర ప్రాంతాల నుంచి పుట్టపర్తికి చేరే రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ నియోజకవర్గం పరిధిలో 19 రోడ్లు, 72 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నిధులు కేటాయించిన విషయం విదితమే.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

-------------

# హిడ్మాను చంపి..ఎన్కౌంటర్ అంటారా

## మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి

## సిపిఐ నేత కూనంనేని డిమాండ్



హైదరాబాద్,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్కౌంటర్గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్కౌంటర్గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

# ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి,**నవంబర్ 19 రిపబ్లిక్ న్యూస్.** శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేసేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని ప్రకటించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకటి.. రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు వీలుంటుందన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్ఓడి ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో ర్యాండమ్గా తొలి విడతలో 5,500 మందిని ఎంపికచేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు.